


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 25 ఆగస్టు 2021 సంపుటి : 03 సంచిక :22 పేజీలు : 4 వెల : రూ 3-00


# పేద ప్రజలు నష్టపోకుండా బాధ్యతగా తీసుకున్నాం: సీఎం జగన్





తాడేపల్లి: అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటామని ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా 10లక్షల 45వేల కుటుంబాలకు రూ.905.57 కోట్లు చెల్లించినట్లు సీఎం జగన్ తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారుల బ్యాంకు ఖాతాల్లో రెండో విడత పరిహారాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రెండో దశ కింద రూ.20వేల లోపు 7 లక్షల మంది డిపాజిటర్ల ఖాతాల్లో రూ.666.84 కోట్ల నగదు జమ చేశామని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థ బాధితులకు న్యాయం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేదని, పేద ప్రజల కోసం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న మనుషుల కోసమే అగ్రిగోల్డ్ స్కామ్ జరిగిందని, గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యంతో కుమ్మక్కైందని సీఎం జగన్ అన్నారు. ప్రైవేట్ సంస్థ బాధితులకు న్యాయం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేవని, 2019 నవంబర్‌లోనే 3.40 లక్షల మందికి రూ.238.73 కోట్లు చెల్లించామని సీఎం జగన్ తెలిపారు. రూ.20వేల లోపు డిపాజిటర్ల ఖాతాల్లో రూ.666.84 కోట్లు, 10లక్షల 45వేల కుటుంబాలకు రూ.905.57 కోట్లు జమ చేశామని సీఎం తెలిపారు. అగ్రిగోల్డ్ వ్యవహారం కొలిక్కి రాగానే మిగిలిన డిపాజిటర్లకు చెల్లింపులు ఉంటాయని సీఎం పేర్కొన్నారు.అగ్రిగోల్డ్ సంస్థను నమ్మి చిన్న వ్యాపారులు నష్టపోయారని, ఆ సంస్థలో ఉన్న డబ్బంతా కష్టజీవులదేనని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వం కష్టజీవుల సొమ్మును కాజేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ స్కామ్‌కు కర్త, కర్మ, క్రియ గత ప్రభుత్వమేనని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న మనుషుల కోసమే అగ్రిగోల్డ్ స్కామ్‌మని, బాధితులకు ఒక్క రూపాయి చెల్లించలేదని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు మోసం చేస్తూ వచ్చిందని సీఎం జగన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హోంమంత్రి సుచరిత మాట్లాడుతూ.. ప్రైవేట్ సంస్థ బాధితులకు న్యాయం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేదని, గతంలో 300 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం జగన్ అండగా నిలిచారని తెలిపారు. రూ.20వేల లోపు డిపాజిటర్ల ఖాతాల్లో రూ.666.84 కోట్ల నగదు జమ చేస్తున్నారని, ఇప్పటికే రూ.10వేలలోపు డిపాజిటర్లకు రూ.238.73 కోట్లు చెల్లించారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో బాధితులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు.అగ్రిగోల్డ్ బాధితులకు మొదటి దశలో రూ.10 వేల లోపు డిపాజిట్‌దారులైన 3.40 లక్షల మందికి 2019లోనే రూ.238.73 కోట్లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీంతో మొదటి, రెండో దశలో కలిపి మొత్తం 10.40 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం రూ.905.57 కోట్లు పంపిణీ చేసినట్లు అయింది.

## ఆ సంస్థ నివేదికలో వైసీపీనేతలే ముందంజ: చినరాజప్ప


అమరావతి: క్రిమినల్స్ ప్రజాప్రతినిధులుగా మారడంపై ఏడీఆర్ సంస్థ ఇచ్చిన నివేదికలో వైసీపీ నేతలే ముందున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..



దొంగచేతికి తాళాలిచ్చినట్టు జగన్మోహన్‌రెడ్డి అనే నేరస్తుడిని ప్రజలు ముఖ్యమంత్రిని చేశారని మండిపడ్డారు.జగన్‌ని ఆదర్శంగా తీసుకొని వైసీపీ నేతలు కబ్జాలు, దోపిడీలకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం అవినీతిలో తొలిస్థానంలో, అభివృద్ధిలో ఆఖరిస్థానంలో ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్వాకాలతో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు కోర్టుబోనుల్లో నిలబడుతున్నారని దుయ్యబట్టారు. దొంగలు, అత్యాచారాలకు పాల్పడేవారు, కబ్జారాయుళ్ళు, అవినీతిపరులకు వైసీపీ కేంద్రంగా మారిందన్నారు.జగన్ ప్రభుత్వంలోని నలుగురు మంత్రులు, నలుగురు ఎంపీలు, 18మంది ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులున్నాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి క్రిమినల్స్‌కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజలు గమనించాలని చినరాజప్ప అన్నారు.

## ఆఫ్ఘన్‌పై పుతిన్‌తో మోదీ సంభాషణ

న్యూఢిల్లీ : ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితులపై రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో వివరంగా మాట్లాడానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితులతోపాటు ద్వైపాక్షిక సంబంధాలపై కూడా మంగళవారం సవివరంగా చర్చించినట్లు తెలిపారు. తమ మధ్య ప్రయోజనకరమైన సంభాషణ జరిగిందని, పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నామని ఓ ట్వీట్‌లో తెలిపారు. ప్రధాని మోదీ మంగళవారం ఇచ్చిన ఓ ట్వీట్‌లో, "ఆఫ్ఘనిస్థాన్‌లో ఇటీవలి పరిణామాలపై నా మిత్రుడు, రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో వివరంగా చర్చించాను. పరస్పరం ప్రయోజనకరమైన రీతిలో అభిప్రాయాలను పంచుకున్నాం. కోవిడ్-19 మహమ్మారి విషయంలో భారత్-రష్యా మధ్య సహకారంతో పాటు ద్వైపాక్షిక ఎజెండాపై చర్చించాం. ముఖ్యమైన విషయాలపై సంప్రదింపులను కొనసాగించేందుకు అంగీకరించాం"



అని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ నుంచి దౌత్య మిషన్‌ను భారత దేశం ఖాళీ చేసింది. తాలిబన్ల వ్యవహార శైలి, ఇతర ప్రజాస్వామిక దేశాల స్పందన ఆధారంగా ఆ ప్రభుత్వంపై నిర్ణయం తీసుకుంటామని భారత్ చెప్తోంది. రష్యా తన దౌత్యవేత్తలను కాబూల్‌లో కొనసాగిస్తోంది. తాలిబన్లతో సంప్రదింపులకు అన్ని మార్గాలను తెరచి ఉంచింది. తాలిబన్ల ప్రభుత్వాన్ని గుర్తించడంపై ఆచితూచి స్పందిస్తోంది. అతి సంప్రదాయవాద పాలకులపై ఓ నిర్ణయం తీసుకోవడానికి తాము ఆత్రుతపడటం లేదని తెలిపింది. ఆఫ్ఘనిస్థాన్ నుంచి పారిపోయిన ప్రజలను రష్యా, తదితర దేశాలకు పంపించాలనే పాశ్చాత్య దేశాల ఆలోచనను రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. శరణార్థుల ముసుగులో ఉగ్రవాదులు రావడాన్ని తాను కోరుకోవడం లేదన్నారు.


## 'మేము మోసపోతే.. ప్రభుత్వం ఆదుకోవడం చరిత్ర'

తాడేపల్లి: అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటామని ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం రెండో విడత డబ్బులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లా నుంచి చంద్రశేఖర్ రావు అనే వాచ్‌మెకానిక్ మాట్లాడుతూ.. "ఐదు సంవత్సరాల పాటు అగ్రిగోల్డ్ కంపెనీలో రోజుకు 40 రూపాయల చొప్పున 18,500 కట్టాను. 2016లో సంస్థను ఎత్తేశారని తెలిసి ఎంతో బాధపడ్డాను. ఎక్కడ తిరిగినా మాకు న్యాయం జరగలేదు. మీరు పాదయాత్రలో మాకు న్యాయం చేస్తానని మాట ఇచ్చారు. దానిలో భాగంగానే మొదటివిడతలో పదివేల రూపాయలలోపు బాధితులకు డబ్బులు ఇచ్చారు. రెండో విడతలో భాగంగా 20వేల రూపాయలోపు బాధితులమైన మాకు ఈ రోజు డబ్బులు ఇచ్చారు'' అని తెలిపారు."దీని గురించి వలంటీర్లు మా ఇంటికి వచ్చి.. వివరాలు తెలుసుకుని.. దగ్గరుండి అప్లికేషన్ నింపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేశారు. ఈ నెల 24 న డబ్బులు వస్తాయని చెప్పారు. మమ్మల్ని ఆదుకున్నందుకు చాలా సంతోషం. ప్రైవేట్ కంపెనీలో డబ్బులు పెట్టి.. మోసపోతే..




ప్రభుత్వం ఆదుకోవడం నిజంగా చరిత్రే. పోయాయనుకున్న డబ్బులు తిరిగి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. మీలాంటి సీఎం ఉన్నందుకు గర్వపడుతున్నాను" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. గుంటూరు నుంచి ఉషా రాణి మాట్లాడుతూ.. "నా భర్త డెలివరీ బాయ్‌గా పని చేసేవారు. పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు పొదుపు చేయాలని భావించి.. అగ్రిగోల్డ్‌లో నెలనెల పొదుపు చేశాం. కానీ 2016లో కంపెనీని ఎత్తేశారని తెలిసి మా కష్టం బూడిదలో పోసిన పన్నీరయ్యిందని బాధపడ్డాం. మా డబ్బులు తిరిగి ఇప్పించాల్సిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థించాం. మీకోసం కార్యక్రమంలో అప్లికేషన్ పెట్టినా లాభం లేదు. ఏడాదిన్నర పాటు నేను ఒక్కదానే ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆ బాధలు వర్ణించలేను. పాదయాత్రలో మీరు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని మాట ఇచ్చారు. దాని ప్రకారమే మొదటి విడతలో పది వేల రూపాలయలోపు బాధితులకు డబ్బులు ఇచ్చారు. దాంతో నాకు నమ్మకం కలిగింది" అన్నారు."ఈరోజు రెండో విడతలో భాగంగా 20 వేల రూపాలయ లోపు లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేశారు. నేను 15 వేల రూపాయలు కట్టాను. నా కష్టార్జితం తిరిగి వస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నాకు ఇద్దరుపిల్లలు. వారికి అమ్మ ఒడి, విద్యా కానుకు ఇలా అన్ని పథకాలు అందుతున్నాయి.

## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు.. కేంద్ర మంత్రి నారాయణ రాణె అరెస్ట్



ముంబై: మహారాష్ట్రలో హైడ్రామా కొనసాగుతోంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి నారాయణ్ రాణేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం ఉద్ధవ్ ఠాక్రేపై వివాదాస్పద వ్యాఖ్యలపై ఫిర్యాదు అందడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. కొంకణ్‌లో జన్‌ఆశీర్వాద్ ర్యాలీలో పాల్గొన్న రాణేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఇది ముందే గ్రహించి రత్నగిరి కోర్టులో నారాయణ్ రాణే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా అది రద్దయ్యింది. బెయిల్ పిటిషన్ రద్దయిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. దీంతో మహారాష్ట్రలో ఒక్కసారిగా ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతకుముందే రాణేను అరెస్ట్ చేస్తున్నట్లు నాసిక్ కమిషనర్ పాండే ప్రకటించారు. అయితే అరెస్ట్ నేపథ్యంలోముంబై హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా నారాయణ్ రాణేకు చుక్కెదురైంది. అత్యవసరంగా పిటిషన్ విచారించలేమని ముంబై హైకోర్టు తెలిపింది. కేంద్ర మంత్రి నారాయణ్ రాణేపై వేర్వేరు ప్రాంతాల్లో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ప్రస్తుతం వాటిపై విచారణ కొనసాగుతోంది.

## ఏపీ ప్రభుత్వ పనితీరును అభినందిస్తున్నాం: జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ ఛైర్మన్

గుంటూరు: ఇటీవల గుంటూరు నగరంలో జరిగిన బీటెక్ విద్యార్థిని రమ్య దారుణ హత్య రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ స్పాట్ విచారణకు ప్రత్యేక బృందాన్ని నియమించింది. ఈ బృందం మంగళవారం గుంటూరులో పర్యటించింది. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ ఛైర్మన్ అరుణ్ హల్దర్ మాట్లాడుతూ.. ఈ ఘటన చాలా బాధ కలిగించిందని



అన్నారు. అతి తక్కువ సమయంలోనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారని ఆయన తెలిపారు.నిందితుడిపై త్వరగా ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని కోరామని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పనితీరును అరుణ్ హల్దర్ ప్రశంసించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం కూడా ఏపీ ప్రభుత్వం వెంటనే అందించిందని ఆయన గుర్తు చేశారు. ఏపీ ప్రభుత్వ దృక్పథం చాలా పాజిటివ్‌గా ఉందని ఆయన వివరించారు. దేశం మొత్తం ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును పరిగణనలోకి తీసుకోవాలని వైస్ ఛైర్మన్ అన్నారు. గుంటూరు రూరల్, అర్బన్ పోలీస్ అధికారులు బాగా పని చేశారు. వారందరికీ అవార్డులు ఇవ్వాలని సిఫార్సు చేస్తామని వైస్ ఛైర్మన్ అరుణ్ హల్దర్ తెలిపారు.

## సీఎం జగన్‌ను కలిసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కలిశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. కాగా గుంటూరు బీటెక్ విద్యార్థిని రమ్య హత్య ఘటనపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ స్పాట్ విచారణకు ప్రత్యేక బృందాన్ని నియమించిన విషయం విదితమే.ఈ క్రమంలో ఈ టీం మంగళవారం గుంటూరులో పర్యటించింది. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ ఛైర్మన్ అరుణ్ హల్దర్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలోనే నిందితుడిని అరెస్ట్ చేయడం సహా బాధిత కుటుంబానికి ఏపీ ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వ తీరును ఆయన అభినందించారు.



## అగ్రిగోల్డ్ సంస్థ అసలు దొంగ చంద్రబాబునాయుడే: హోంశాఖ మంత్రి సుచరిత

గుంటూరు ఆగష్టు 24 అగ్రిగోల్డ్ సంస్థ విషయంలో అసలు దొంగ చంద్రబాబునాయుడేనని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత మండిపడ్డారు. లక్షలాదిమంది ప్రజలకు అగ్రిగోల్డ్ శాపంగా మారటానికి ప్రధాన కారకుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని చెప్పారు. ఆయన హయాంలోనే అగ్రిగోల్డ్ కనీసం సెబీ అనుమతి లేకుండా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గుంటూరులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అగ్రిగోల్డ్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకుని ప్రజలు, బాధితుల నెత్తిన శఠగోపం పెట్టారని పేర్కొన్నారు.దేశ చరిత్రలో ఆర్థిక నేరాల ద్వారా మోసపోయిన ప్రజలను ఆదుకున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. అగ్రిగోల్డ్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి రూ. వేల కోట్లు వసూలు చేశారని, 2014 డిసెంబర్‌లో బోర్డు తిప్పేశారని తెలిపారు. అప్పుడు చంద్రబాబు బాధితులకు న్యాయం చేస్తానని చెప్పి అగ్రిగోల్డ్ ఆస్తులపై కన్నేసి డిపాజిట్‌దారులను నట్టేట ముంచాడన్నారు.అగ్రిగోల్డ్‌తో కుమ్మక్కై విలువైన ఆస్తులను కాజేసి 2014 నుంచి 2019 వరకు బాధితులకు



సొమ్ము చెల్లించకుండా తొక్కిపట్టి ప్రజలను మోసం చేశాడని చెప్పారు. 300 మంది ఏజెంట్లు ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రజల కష్టాలను గమనించిన జగనన్న వారికి చెప్పినట్లే ఇప్పటికే రూ.10 వేలలోపు డిపాజిట్‌దారులకు డబ్బు చెల్లించారని, ఇప్పుడు రూ.20 వేలలోపు డిపాజిట్‌దారులకు చెల్లిస్తున్నారని వివరించారు. గుంటూరు ఏటీ అగ్రహారంలో ఒక యువతిపై కానిస్టేబుల్ అత్యాచారం చేసినట్లు లోకేశ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.

# సంపాదకీయం

బుధవారం 25 ఆగస్టు 2021

## బిగ్ బ్రదర్ పాత్రలో మోడీ..

తనకు వ్యతిరేకంగా పెరుగుతున్న అసంతృప్తి, అసమ్మతి, వ్యతిరేకతలను బలవంతంగా అదుపు చేసేందుకు బ్రహ్మాస్త్రాన్ని సిద్ధం చేస్తోంది కేంద్రప్రభుత్వం. ప్రెస్, సినిమా, సోషల్ మీడియాలను ఒకే దెబ్బతో కంట్రోల్ చేసేందుకు సూపర్ యాక్టుకు రూపకల్పన చేసే దిశలో పావులు కదుపుతోంది. ఈ ఏడాది శీతాకాలం సమావేశాల్లో పార్లమెంటులో కొత్త చట్టాన్ని ఆమోదింపచేయాలని భావిస్తున్నారు. దీనికి ప్రతిపక్షాలు, ప్రాంతీయ పార్టీలు సహకరించే అవకాశాలున్నాయి. చట్టంలో భాగంగా రాష్ట్రప్రభుత్వాలకూ విస్తృత అధికారాలు లభించనున్నాయి. అందువల్ల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నించకపోవచ్చు. చట్టం రూపురేఖలు పూర్తిగా తెలియకపోయినా, భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందేమోననే ఆందోళన వ్యక్తమవుతోంది. రాజకీయ కారణాలతోనే కేంద్ర ప్రభుత్వం బిగ్ బ్రదర్ వైఖరి తీసుకుంటోందని జాతీయ మీడియాలోని ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు. రకరకాల రూపాల్లో ఉన్న మీడియాను ఏకీకృత చట్టం పరిధిలోకి తేవడం ద్వారా పారదర్శకత, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకే సూపర్ యాక్టు తీసుకురావాలనుకుంటున్నట్లు కేంద్రం చెబుతోంది.ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్నాయి. కానీ ఆ పాత్రను మీడియా కొంతకాలంగా బాగా పోషిస్తోంది. తొలి దశలో కేంద్రానికి బాగా సహకరించిన ప్రధాన స్రవంతిలోని మాధ్యమాలు క్రమేపీ వ్యతిరేక గళం విప్పుతున్నాయి. విద్యా, మేధావి వర్గాల నుంచి వ్యక్తమవుతున్న నిరసన స్వరాలు మీడియాను ఆకర్షిస్తున్నాయి. పైపెచ్చే ఏదో రూపంలో మీడియాపై ఉక్కు పాదం మోపాలని కేంద్రం చూస్తుండటాన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే కొంతకాలంగా కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ అంశాలను ఫోకస్ చేస్తున్నాయి. న్యాయస్థానాల తీర్పులు, పరిశీలనలు, ప్రతిపక్షాల ఆందోళనలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ఇటీవలి కాలంలో మీడియా హైలైట్ చేస్తోంది. దీనివల్ల ప్రభుత్వ ప్రతిష్ట బాగా దెబ్బతింటోంది. ప్రత్యేక సర్వేల పేరుతోనూ వ్యతిరేక వార్తలకు ఉద్దేశపూర్వకంగా పెద్దపీట వేస్తున్నాయి. చాలా కాలంగా వీటిని పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు సూపర్ యాక్టు ద్వారా కంట్రోల్ చేయాలనే ఆలోచనకు వచ్చింది. తప్పుడు వార్తలు రాసే ప్రచురించే , ప్రసారం చేసే ప్రెస్ తోపాటు, సినిమా, సోషల్ మీడియాపైనా చర్యలకు కొత్త నిబంధనలకు చట్టంలో అవకాశం కల్పిస్తారు.సినిమాలకు సంబంధించి సెన్సార్ బోర్డు నియంత్రణ సంస్థగా ఇంతవరకూ ఉంటూ వస్తోంది. అత్యంత ప్రభావశీలమైన ఈ మీడియాపై ఇప్పటివరకూ పెద్దగా రాజకీయ పరమైన ఆంక్షలు, నిబంధనలు లేవనే చెప్పాలి. సామాజిక అశాంతి, అశ్లీలతలపైనే సెన్సార్ దృష్టి పెడుతోంది. సృజనాత్మకత పేరుతో చారిత్రక అంశాలను తప్పుదోవపట్టించినా, నాటకీయంగా సంఘటలను మలిచేందుకు చరిత్రకు వక్రభాష్యాలు చెప్పినా చెల్లుబాటవుతున్నాయి. భవిష్యత్తులో అటువంటి అంశాలనూ సెన్సార్ పరిధిలోకి తేనున్నట్లు సమాచారం. అంతేకాకుండా గతంలో సెన్సార్ అనుమతులు పొందిన సినిమాలు సైతం అభ్యంతర కర రీతిలో ఉంటే దశాబ్దాల తర్వాత కూడా రీసెన్సారింగ్ కు వెళ్లాల్సి ఉంటుందని చెబుతున్నారు. అంటే విధానపరమైన అంశాల్లో విభేదించే సినిమాలపైన ఫిర్యాదుల పేరుతో ప్రదర్శన అర్హతకు గండి పడవచ్చు. సినిమాలోని ఒక వర్గం ఉద్దేశ పూర్వకంగా కేంద్రప్రభుత్వానికి వ్యతిరేక వ్యాఖ్యలతో సినిమాలు నిర్మిస్తోందనేది కేంద్రం అనుమానం. బీజేపీతో సైద్ధాంతిక విభేదాలతో ప్రజల్లో అశాంతికి సినిమా మాధ్యమాన్ని వినియోగించుకుంటున్నారనేది కేంద్రం ఆరోపణ. సామాజిక మాధ్యమాల్లో అంతర్జాతీయ దిగ్గజాలైన వాట్సాప్, ట్విట్టర్ వంటి వాటిని కేంద్ర ప్రభుత్వం ఇటీవల అదుపు చేయగలిగింది. గతంలో వీటికి విచ్చలవిడితనం ఉంటుండేది. పాశ్చాత్యదేశాలకు చెందిన తమను భారత ప్రభుత్వం ఏమీ చేయలేదని కొంతకాలం క్రితం వరకూ ఈ వేదికలు భావిస్తుండేవి. అయితే న్యాయస్థానాలు సైతం ప్రభుత్వానికి మద్దతు పలకడంతో ఈ మధ్యనే ఈ సంస్థలు దారికొచ్చాయి. ఇప్పుడు నియంత్రణ యంత్రాంగాలనూ ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఈ విజయంతోనే కేంద్రప్రభుత్వానికి తనపై తనకు నమ్మకం ఏర్పడింది. ప్రెస్ కౌన్సిల్, కేబుల్ టీవీ నియంత్రణ చట్టం, సినిమాటోగ్రఫి చట్టం వంటివాటితోపాటు ఓటీటీ వేదికపై నిర్మితమవుతున్న చిత్రాలు, సోషల్ మీడియా వివిధరూపాలను పరిగణనలోకి తీసుకుంటూ నియంత్రణ, నిర్వహణపై శక్తిమంతమైన చట్టం తేవాలని సంకల్పిస్తున్నారు. బహిరంగంగా మంచి ఉద్దేశాలను ప్రకటిస్తున్నారు కేంద్రపెద్దలు. కానీ అంతర్గతంగా ప్రభుత్వం పై ప్రచార దాడి చేయకుండా రక్షణ కవచం నిర్మించుకోవడమూ చట్టంలో లక్ష్యంగా ఉండవచ్చు. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని మీడియా, సినిమా వంటి కళారూపాలను వేదించేందుకు పూనుకునే అవకాశం కూడా ఉంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం వ్యక్తమవుతున్నప్పుడు చాలా సంయమనం వహించాల్సి వస్తుంది. మీడియా మౌనాన్ని ఆశ్రయించకతప్పకపోవచ్చు. అదే ప్రస్తుతానికి మీడియాతోపాటు మేధావులను ఆందోళనకు గురి చేస్తున్న

## కొణతాలలకు బ్యాడ్ టైమ్ స్టారయినట్టేనా

విశాఖపట్టణం, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)విశాఖ జిల్లాలో ఒకనాడు చక్రం తిప్పిన నాయకుడు కొణతాల రామకృష్ణ. ఆయన రాజకీయ ప్రవేశమే లక్కీగా సాగింది. ఆయన 1989లో నాటి టీడీపీ సిట్టింగ్ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం మీద కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో గెలిచి దేశాన్ని ఆకట్టుకున్నారు. గిన్నీస్ రికార్డుకు కూడా ఎక్కారు. అలా వరసబెట్టి నాలుగు దఫాలు అనకాపల్లి నుంచి ఎంపీ అయ్యాక కొణతాల రామకృష్ణ 2004లో ఎమ్మెల్యేగా తొలిసారి పోటీ చేసి గెలిచారు. నాడు వైఎస్సార్ ప్రభుత్వంలో జిల్లాలో ఏకైక మంత్రిగా చక్రం తిప్పారు. వైఎస్సార్ కూడా విశాఖ జిల్లాకు కొణతాలను సామంతరాజుగా చేసేశారు. వైఎస్ తొలిసారి సీఎం అయినప్పుడు జిల్లాలో కొణతాల ఆడిందే ఆట.. పాడిందే పాటగా ఉండేది.కొణతాల రామకృష్ణ 2009 ఎన్నికల్లో మాత్రం ప్రజారాజ్యం నుంచి పోటీ చేసిన గంటా శ్రీనివాసరావు చేతిలో ఓడిపోయారు. అదే ఆయన రాజకీయానికి అతి పెద్ద బ్రేక్ వేసేసింది. వైఎస్సార్ బతికి ఉంటే నామినేటెడ్ పదవో, రాజ్యసభ సీటో ఆయనకు దక్కేది. కానీ వైఎస్సార్ చనిపోవడంతో కొణతాల రామకృష్ణ రాజకీయం కూడా రివర్స్ అయింది. ఆయన జగన్ వైపు వచ్చారు. వైసీపీ ఆవిర్భావంలో చురుకైన పాత్ర పోషించారు. ఇక 2014 ఎన్నికల్లో ఆయన తన తమ్ముడికి అనకాపల్లి టికెట్ ఇప్పించుకున్నారు. విశాఖలో వైసీపీ ఎంపీగా పోటీ చేసిన వైఎస్ విజయమ్మ కోసం కొణతాల రామకృష్ణ ప్రచారం చేశారు. కానీ ఆమె ఓటమి పాలు అయింది. దాంతో కొణతాల విపక్షాలతో కుమ్మక్కు కావడం వల్లనే ఇలా జరిగింది అని జగన్ భావించి ఆయన్ని పార్టీకి దూరం పెట్టారు.ఆ తరువాత కొణతాల రామకృష్ణ టీడీపీలో చేరినా కూడా అక్కడ కూడా మర్యాద దక్కలేదు. ఆయన రాజ్యసభ సీటు కోరుకున్నా చంద్రబాబు ఇవ్వలేదు. ఇక అనకాపల్లి ఎంపీ సీటు కూడా ఇవ్వకపోవడంతో కొణతాల రామకృష్ణ బాగా నిరాశపడ్డారు, 2019 ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలు కావడంతో కొణతాల పూర్తిగా రాజకీయ సన్యాసం చేసేశారు. అయితే ఆయని తిరిగి వైసీపీ వైపుగా తీసుకువచ్చేందుకు కొంతమంది ప్రయత్నించారు. కానీ జగన్ మాత్రం ససేమిరా అంటూనే వచ్చారు. ఇక తాజాగా అనకాపల్లిలో కొణతాల ఫ్యామిలీ ఆక్రమించుకున్న దేవాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో కొణతాలకు వైసీపీ పూర్తిగా రెడ్ సిగ్నల్ చూపించింది అనే అంటున్నారు.మొత్తానికి చూస్తే కొణతాల రామకృష్ణ పొలిటికల్ కెరీర్ కంప్లీట్ గా క్లోజ్ అయిందనే చెప్పాలి. ఆయన వియ్యంకుడు అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు 2024లో టికెట్ వచ్చినా కొణతాల సరే అనాల్సిందే తప్ప అంతకు మించి ఆయన సౌండ్ చేసే సీన్ టీడీపీలో లేదనే అంటున్నారు. ఎలాంటి కొణతాల రామకృష్ణ ఎలా అయిపోయారు అనే ఇపుడు జిల్లా రాజకీయాల్లో చర్చించుకునే పరిస్థితి ఉంది.

## జీవీ శ్రీ రాజ్ అత్యుత్సాహంపై సెటైర్లు

కాకినాడ, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)జీవీ శ్రీ రాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాత్రమే. అమలాపురం మాజీ ఎంపి హర్ష కుమార్ తనయుడు కావడం తప్ప ఆయనకంటూ వ్యక్తిగత గుర్తింపు వచ్చిన సందర్భాలు చాలా తక్కువ. లండన్ లో చదువుకుని రాజకీయాలపై ఆసక్తితో తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకుని తానేమిటో నిరూపించుకోవాలనే తపన శ్రీ రాజ్ లో చాలా ఉంది. ఈ క్రమంలో కొన్ని దూకుడు పనులు చేసి వివాదాల్లో చిక్కుకోవడం శ్రీ రాజ్ కు అలవాటుగా మారింది. ఒక్కోసారి శ్రీరాజ్ చేసే కార్యక్రమాలు తండ్రి హర్ష కుమార్ కు తలపోటుగా మారతాయనే ప్రచారం ఆయన ప్రత్యర్థులు చేస్తూ ఉంటారు. తాజాగా శ్రీ రాజ్ ట్విట్టర్ కు వ్యతిరేకంగా చేపట్టిన వినూత్న నిరసన దేశవ్యాప్త చర్చకు కాంగ్రెస్ లో తెరతీసింది.సమైక్య ఆంధ్ర ఉద్యమ కారులు హర్ష కుమార్ కాలేజ్ పై దాడి కి పాల్పడినప్పుడు వారిని చితకొట్టి వార్తల్లో నిలిచాడు శ్రీ రాజ్. ఆ తరువాత రాష్ట్ర విభజన కు వ్యతిరేకంగా రాజమండ్రి విమానాశ్రయం కు వెళ్ళి విమానాలనే ఆపాలని చూశాడు హర్ష తనయుడు జీవీ శ్రీ రాజ్. నాడు మీడియా లో శ్రీ రాజ్ హై లైట్ అయ్యాడు. అయితే ఆ కేసు నుంచి బయటపడటానికి చాలా కాలమే పట్టింది. అదే విధంగా హర్ష కుమార్ ను జగన్ సర్కార్ న్యాయమూర్తి పై దూషణ కేసులో అరెస్ట్ చేసినప్పుడు ఎస్ ఐ రొటీన్ గా మాట్లాడిన మాటలను వీడియో రికార్డ్ చేసి వైరల్ గా మారింది. ఇలా సంచలనాలు సృష్టించే క్రమంలో శ్రీరాజ్ తాజాగా కాంగ్రెస్ అధినేత యువరాజు రాహుల్ గాంధీ దృష్టిలో నేరుగా చేసిన ప్రయత్నం వికటించి పార్టీనుంచి సస్పెండ్ కావాలిసి వచ్చింది.ఇటీవల రాహుల్ గాంధీ వర్సెస్ ట్విట్టర్ వార్ నడుస్తుంది. ఆయన ఖాతాను ట్విట్టర్ బ్యాన్ చేసింది. ఈ అంశంపై రాహుల్ గాంధీ వరకు తాను చేసిన కార్యక్రమం వెళ్ళాలి అని శ్రీ రాజ్ భావించాడు. వెంటనే కౌంజు పిట్టను తెచ్చి కాల్చి తన అనుచరులతో కలిసి తింటూ కొంత పక్షి మాంసం ట్విట్టర్ ఢిల్లీ హెడ్ క్వార్టర్ కి పోస్ట్ చేశాడు. ఇదంతా వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశాడు శ్రీ రాజ్. ట్విట్టర్ తమ అధినేత కు చేసిన అవమానానికి నిరసనగా శ్రీ రాజ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రకటించారు. అనుకున్నట్లే ప్రచారం లభించింది.అయితే ఈ కార్యక్రమం వివాదాస్పదం అయ్యింది. హర్ష కుమార్ వ్యతిరేక వర్గం పార్టీకి సంబంధం లేని కార్యక్రమాలు తో శ్రీ రాజ్ ఇబ్బంది పెడుతున్నట్లు కొందరు ఫిర్యాదు చేశారు. పక్షిని హింసించి కాల్చి తింటూ రాహుల్ గాంధీ కి చెడ్డపేరు తెస్తున్నారని ఫిర్యాదులు వెళ్ళడంతో చిత్రంగా ఈ వ్యవహారం పై అధిష్టానం సీరియస్ అయ్యింది. శ్రీ రాజ్ ను పార్టీ సస్పెండ్ చేసింది. తానొకటి తలిస్తే పార్టీ మరొకటి తలచిందని మదన పడ్డ శ్రీ రాజ్ సోనియా గాంధీ కి తానే తప్పు చేయలేదంటూ మరో వీడియో పంపి సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ వేడుకున్నారు. ఇదంతా ఎలా ఉన్నా ఇటీవలే కాంగ్రెస్ లో కుమారుడితో సహా చేరిన హర్ష కుమార్ కి ఎపి పిసిసి అధ్యక్షుడి పదవి ఖరారు అయ్యేలా ఉన్న తరుణంలో సన్ స్ట్రోక్ ఇబ్బందిగా మారింది.

## ఎంతటి రసికులు..తెలిసేరా..



### వైసీపీలో ఆడియోల గోల

గుంటూరు, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)ఏపీలో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. కానీ రాజకీయ సమీకరణలు మాత్రం వేగంగా మారుతున్నాయి. ప్రతీ ఎన్నికకూ కొన్ని వర్గాలు ఆశగా ముందుకు వస్తాయి. ఈసారి మేమే అంటూ కూడా గట్టిగా చెప్పుకుంటాయి. అయితే ఏపీలో రెండే రెండు పార్టీలుగా వ్యవహారం మారింది. అయితే టీడీపీ లేకపోతే వైసీపీ అన్నట్లుగా పాలిటిక్స్ సాగుతోంది. ఇదిలా ఉంటే వైసీపీలో కాపులు ఈ మధ్య కొంత అసహనంగా ఉన్నారని టాక్. దానికి అనేక కారణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా వారిని అదే పార్టీలో కొందరు టార్గెట్ చేస్తున్నారు అన్నదే చర్చగా ఉంది.వైసీపీ అధికారంలోకి వచ్చాక థర్టీ యియర్స్ ఇండస్ట్రీ పృధ్వీ రాజ్ ని రాస లీలల ఆడియో లీకులతో హడలెత్తించారు. ఆయన ప్రతిష్టాత్మకైన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇక అంబటి రాంబాబుకు ఇప్పటికి రెండు సార్లు ఇలాగే జరిగింది. ఇపుడు మంత్రి అవంతి శ్రీనివాస్ మీదన కూడా ఇదే దాడి సాగింది. వీరంతా ఒకే సామాజికవర్గం అని వేరేగా చెప్పాల్సింది లేదు. పైగా వీరి మీద ఈ రకంగా దాడులు చేస్తున్న వారు, చేయిస్తున్న వారు కూడా వైసీపీలోనే ఉన్నారని అనుమానిస్తున్నారు. వారు కూడా ఒకే సామాజికవర్గం వారు అని కూడా అంటున్నారు. మరి తమ మద్దతుతో అధికారంలోకి వచ్చిన వైసీపీలో తమను బదనాం చేయడమేంటి అన్న చర్చ అయితే వాడిగా వేడిగా ఫ్యాన్ పార్టీలో సాగుతోందిట.విశాఖ జిల్లా సీనియర్ వైసీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ రెండవ కుమార్తె వివాహ నిశ్చితార్థం విశాఖ సిటీలో తాజాగా జరిగింది. దానికి వైసీపీకి చెందిన కాపు సామాజిక వర్గం నేతలు ఎమ్మెల్యేలు అంతా హాజరయ్యారు. సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా అటెండ్ అయ్యారు. ఆయనే అక్కడ ముఖ్య ఆకర్షణగా ఉన్నారు. వైసీపీ ద్వారా గెలిచిన కాపు ఎమ్మెల్యేలు నేతలు అంతా కలసి ఈ సందర్భంగా ముచ్చటించుకున్నారు అంటున్నారు. బొత్సతో కలసి తమ మనసులోని విషయాలను పంచుకున్నారని కూడా తెలుస్తోంది. బొత్స సైతం ఈ మధ్య అధినాయకత్వం పోకడల పట్ల కొంత ఆవేదన చెందుతున్నారు అన్న వార్తల నేపధ్యంలో అంతా కలవడం అంటే విశేషంగానే చెప్పుకోవాలి.కాపులకు ఒక పార్టీ ఉంది. పవన్ కులం లేదు అన్నా కూడా కాపు యువకులు చాలా మంది తమ సొంత పార్టీగానే భావిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ అధికారంలో ఉంది. కొంత అసంతృప్తి ఉండడం కూడా సహజమే. ఇక ఇపుడు సొంత పార్టీలోనే వర్గ విభేదాలతో తమను టార్గెట్ చేస్తున్నారు అని కాపులు భావిస్తే అది పెద్ద చిచ్చుగానే మారుతుంది. అది ముదిరి మంటలు వ్యాపించకుండానే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. తొందరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉండవచ్చు అంటున్నారు. అందువల్ల అప్పటికి ఇలాంటి చిన్న చిన్న మనస్పర్ధలు లేకుండా చూసుకోకపోతే అవీ ఇవీ కలసి ఏకంగా కార్చిచ్చులాగ కూడా వ్యాపించి పార్టీకే ఇబ్బందిగా మారుతుంది అంటున్నారు. చూడాలి మరి దీని మీద హై కమాండ్ ఏం ఆలోచిస్తుందో.

## భారీగా పెరిగిన మిర్చి సాగు



గుంటూరు, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)టూరు జిల్లాలో రైతులు ప్రస్తుతం పత్తికి ప్రత్యామ్నాయంగా మిర్చి వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో, జిల్లాలో ఈ ఏడాది పత్తి విస్తీర్ణం గణనీయంగా తగ్గి, మిర్చి విస్తీర్ణం పెరగనుంది. జిల్లాలో 4.24 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 2.44 లక్షల ఎకరాల్లోనే సాగైంది. ఈ నెలాఖరుకు మరో లక్ష ఎకరాల్లో సాగవురతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది ఇదే సమయానికి 3.60 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ రైతులు పత్తి విత్తనాలు నాటుతున్నారు. పత్తి సాగుకు ఈ నెలాఖరు వరకు సమయం ఉందని అధికారులు తెలిపారు.మిర్చి సాధారణ సాగు 1.84 లక్షల ఎకరాలుగా అంచనా వేయగా ఈ ఏడాది ఇప్పటికే 2.50 లక్షల ఎకరాల్లో మిర్చి సాగవనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మిర్చి 44 వేల ఎకరాల్లో సాగైంది. మిర్చి సాగుకు సెప్టెంబరు 15 వరకు అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు. పత్తికి గతేడాది ఆశించిన ధరలు రాకపోవడం, దిగుబడులు తగ్గడం, గులాబి పురుగు ప్రభావం, తెగుళ్ళు, నకిలీలల బెడద ఇత్యాది కారణాల వల్ల ఈ ఏడాది రైతులు పత్తి సాగుకు కొంతమేరకు వెనుకంజ వేశారు. పత్తి సాగుకు వాతావరణం అనుకూలించడం లేదు. కాయలు కాసి పత్తి చేతికి వచ్చే సమయంలో వర్షాలు రావడం, గులాబి పురుగు కాయలను తినేయడంతో మెట్ట ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో గతేడాది దిగుబడి గణనీయంగా తగ్గింది. పత్తి సాగులో తీవ్ర నష్టాలను చవిచూసిన రైతులు మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండథంతో మిర్చి సాగుకు సన్నద్ధం అవుతున్నారు. మిర్చి క్వింటాలు కనిష్ట ధర రూ.10 వేలకు తగ్గకుండా లభిస్తోంది. గరిష్టంగా 20 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. సీజన్‌లో గరిష్టంగా రూ.12 వేలు పలికినా సీజన్ పూర్తయిన తరువాత రూ.15 వేలకుపైగా వస్తుండడంతో మిర్చి వైపు రైతులు ఆసక్తిగా ఉన్నారు. మిర్చి సాగుకు పెట్టుబడి రూ.లక్ష వరకు అవుతున్నా ఎంతో కొంత ఆదాయం ఉంటుందని భావించిన పత్తి రైతులు పంట మార్పిడిలో భాగంగా ఈ ఏడాదికి మిర్చి సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

## వాళ్లద్దిరిని దగ్గర చేస్తున్న జగన్

విజయవాడ, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)ఔను? బీజేపీ కనుక టీడీపీతో చేతులు కలిపితే.. అది జగన్ చేసుకున్న స్వయంకృత అపరాధమే అవుతుందని అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం బీజేపీ అవసరం జగన్‌కు ఎంత ఉందో.. అంతకన్నా ఎక్కువగా టీడీపీకి ఉంది. 2014 ఎన్నికల్లో టీడీపీ.. బీజేపీతోనే చేతులు కలిపి అధికారం దక్కించుకుంది. కేంద్రంలోనూ మంత్రి పదవులు దక్కించుకుంది. 2019 ఎన్నికలకు వచ్చే సరికి బీజేపీని విడిచిపెట్టి ఒంటరి పోరు చేసింది. ఇది అప్పట్లో కరెక్టేనని టీడీపీ అధినేత చంద్రబాబు భావించారు. అయితే.. రాను రాను పరిస్థితులను సమీక్షించుకున్న సీనియర్లు.. అది చాలా పెద్ద తప్పని నిర్ణయానికి వచ్చారు.దీంతో అప్పటి నుంచి తిరిగి బీజేపీతో చేతులు కలిపేందుకు టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు అవకాశం చిక్కినా.. బీజేపీతో కలిసి ప్రయాణం చేయాలని భావిస్తోంది. ఇక, ఇప్పుడు.. టీడీపీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. వచ్చే ఎన్నికల్లో మీరు అడిగిన సీట్లు ఇస్తాం.. కలిసి పోటీ చేద్దాం.. అని చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు.. కేంద్రంలో మంత్రిగా కూడా చక్రం తిప్పిన నేత బీజేపీకి ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే.. ప్రస్తుతం టీడీపీకి ఉన్న వ్యతిరేకత, పుంజుకుంటుందో లేదో తెలియని సందిగ్ధంలో ఉన్న నేపథ్యంలో బీజేపీ నేతలు ఈ విషయంపై ఎటూ తేల్చలేదు.ఇదిలావుంటే.. మరోవైపు.. బీజేపీనే స్వయంగా.. జగన్‌తో జట్టుకట్టేందుకు రెడీ అవుతోంది. కేంద్రంలో అవసరాలే దీనికి ప్రధాన ప్రాతిపదికగా ఉన్నాయి. వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్రపతి ఎన్నికలో జగన్ నిర్ణయం అత్యంత కీలకంగా మారింది. అదే సమయంలో మోడీ ముచ్చటగా మూడోసారి కూడా ప్రధాని అవ్వాలంటే.. జగన్ మద్దతు అప్పటికి అవసరమైన అనివార్య పరిస్థితి రానుంది. ఈ క్రమంలో బీజేపీ కొన్నాళ్లుగా జగన్‌ను బుజ్జగిస్తోంది. కీలక నిర్ణయాలు తీసుకోకపోయినా.. జగన్‌కు అప్పాయింట్‌మెంట్ ఇవ్వడంతోపాటు.. పార్టీ నేతలు.. జగన్‌పై విమర్శలు చేయకుండా.. ముఖ్యంగా మిత్రపక్షం జనసేనను కట్టడి చేయడంలోనూ.. కేంద్రంలోని బీజేపీ పెద్దలు పరోక్షంగా సహకరిస్తున్నారు.ఈ క్రమంలో ఇప్పుడు జగన్ బీజేపీతో చేతులు కలిపితే.. ఒక విధంగా రాజకీయాలు మారనున్నాయి. అలాకాకుండా.. ఆయన బెట్టుకుపోయి.. బీజేపీని కాదంటే.. ఆ లోటును భర్తీ చేసేందుకు టీడీపీ కాచుకుని కూర్చుంది. బీజేపీ కూడా జగన్ ను బతిమాలకుండా.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే.. మొత్తానికే జగన్‌కు ఇబ్బందులు రావడంతోపాటు ఏపీలో రాజకీయ సమీకరణలు అనూహ్యంగా మలుపుతిరిగి.. వైసీపీకి నష్టం చేకూరుస్తాయని అంటున్నారు పరిశీలకులు. ఈ క్రమంలో బీజేపీ-టీడీపీ జట్టుకడితే.. అది జగన్‌దే తప్పవుతుందని అంటున్నారు. మరి సీఎం ఏం చేస్తారో చూడాలి.

## లోకల్ లీడర్లకు నో ఎంట్రీ

శ్రీకాకుళం, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)ఎంత మంత్రి అయినా.. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సి ఉన్నా.. స్థానికంగా కూడా పట్టించుకుంటారు. లోకల్ పాలిటిక్స్‌పై ఎప్పుడూ.. ఒక కన్నేసి ఉంచుతారు. అంతేకాదు, స్థానికంగా ఉన్న నేతలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. ఎందుకంటే .. మళ్లీ మళ్లీ విజయం దక్కించు కోవాలంటే.. ఖచ్చితంగా స్థానిక నేతలను ఆదరించాల్సిన.. వారి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఢిల్లీకి రాజు అయినా స్థానికంగా పట్టు లేకపోతే వాళ్ల పొలిటికల్ లైఫే క్లోజ్ అవుతుంది. రాష్ట్ర స్థాయిలో మంత్రులుగా ఉన్న నేతలు కూడా లోకల్‌గా ప్రజల్లో పట్టు లేక పతనమైపోయిన వారు ఎందరో ఉన్నారు. ఇది అందరికీ.. అన్ని పార్టీల నేతలకూ తెలిసిన విషయమే. అయితే.. ఉత్తరాంధ్ర మంత్రి సీదిరి అప్పలరాజుకు మాత్రం.. లోకల్ లీడర్లు, లోకల్ పాలిటిక్స్ గురించి అస్సలు ఇష్టం లేదట. ఈ మాట ఇప్పుడు ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న పలాస నియోజకవర్గంలోనే.. అది కూడా వైసీపీ కేడర్లోనే వినిపిస్తోంది.మంత్రి అప్పలరాజుని కలిసి.. తమ కష్టాలను చెప్పుకొనేందుకు ప్రయత్నిస్తున్న లోకల్ లీడర్లను సదరు మంత్రి పీఏలు దగ్గరకు కూడా రానివ్వడం లేదని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అంతేకాదు.. ఎవరైనా నేతలు.. పట్టుబట్టి.. అప్పాయింట్‌మెంట్ దక్కించుకున్నా.. కూడా లోకల్ విషయాలు మాట్లాడొద్దని.. ముందుగానే వారికి దిశానిర్దేశం చేస్తున్నారట. మరి ఎందుకు ఇలా అప్పలరాజు మారిపోయారు ? అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానం వస్తోంది. తాను నియోజకవర్గాన్ని జయించానని.. అందుకే తనకు మంత్రి పదవి ఇచ్చారని.. తనకు తిరుగులేదన్న భావనతో ఆయన వ్యవహరిస్తున్నారని పార్టీ నేతలు మండిపడుతున్నారు.అయితే.. నిజానికి అప్పలరాజుకు అతిపిన్న వయసులోనే పదవి లభించింది. దశాబ్దాలుగా అక్కడ బలమైన నేతలుగా ఉన్న వారిని కాలం కలిసొచ్చి? జగన్ వేవ్‌లో ఆయన ఓడించారు. సామాజిక సమీకరణల్లో ఎవ్వరికి రానట్టుగా రెండేళ్లకే లక్ చిక్కి మంత్రి పదవి కూడా వచ్చింది. ఆ తర్వాత ఆయన వైఖరిలో పూర్తి మార్పు వచ్చిందట. ఆయన ఏదో సాధించానని ఇప్పుడే భావించడం సరికాదు. ఇంకా చాలా లైఫ్ ఉంది.. కానీ, ఆయన వైఖరి.. ఆయన పీఏలు చేస్తున్న హడావుడి చూస్తే.. మాత్రం.. రెండు మూడు సార్లు మంత్రిగా చేసిన వారికంటే కూడా ఎక్కువగానే వ్యవహరిస్తున్నారని.. ఇది పార్టీకి.. తనకు కూడా మంచిది కాదని సూచిస్తున్నారు.జిల్లాలో ఉన్న మరో కీలక నేతతో పాటు మూడున్నర దశాబ్దాలుగా ఉన్న సీనియర్ నేతలను సైతం డామినేట్ చేసేలా అప్పలరాజు వ్యవహార శైలి ఉందని సొంత పార్టీ నేతలే నొచ్చుకుంటున్నారు. ఈ పరిణామం వల్ల.. కొత్తగా వచ్చేది ఏమీ లేదని.. కానీ, పోయేది మాత్రం ఎక్కువగా ఉంటుందని.. అంటున్నారు. అప్పలరాజుకు తెలియకుండానే జిల్లాలో సొంత పార్టీలో శత్రువులు ఎక్కువ అవుతున్నారు. అది పక్కన పెడితే స్థానికంగా మంత్రిగా ఆయన పలాసలో తన ముద్ర వేయాలంటే స్థానిక సమస్యలను, నేతలను పట్టించుకుంటే ఆయనకు లోకల్ గౌరవం ఉంటుందని అంటున్నారు

## ఉత్తమ సేవలు అందిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కి ప్రసంసాపత్రం

పెద్దపల్లి ఆగస్ట్ 24రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నిమ్మతి అశోక్ విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రదానం చేయు ప్రసంసా పత్రానికి అశోక్ ను ఉన్నతాధికారులు ఎంపిక చేసారు. స్వతంత్ర దినోత్సవం రోజు అశోక్ అందుబాటులో లేకపోవడంతో మంగళవారం ట్రాఫిక్ ఏసీపీ బాలరాజు, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రసంసా పత్రాన్ని అశోక్ కు అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ, సీఐ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచి రామగుండం ట్రాఫిక్ విభాగానికి మంచి పేరు తీసుకువచ్చేలా అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అశోక్ ని అభినందిస్తూ భవిష్యత్ లో మరిన్ని అవార్డులు రివార్డులు పొందాలని ఆకాంక్షించారు.

# అనిల్ కు డేంజర్ బెల్స్



నెల్లూరు, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)అధికారాలు, హోదాలు, రాజసాలు, రాజరికాలు రాజకీయాల్లో గాలిమేడలే. ఎపుడు ఎవరికి కుర్చీ దక్కుతుందో మరెపుడు పోతుందో కూడా అసలు ఊహించడం కష్టం. ఇక మంత్రులని నియమించుకునే అధికారం పార్లమెంటరీ డెమోక్రసీ సెటప్ లో ప్రధాని, ముఖ్యమంత్రులకు ఉంటుంది. ప్రజలు ఓటు వేసి ఎమ్మెల్యేలను గెలిపిస్తారు. వారు మంత్రులు అయ్యేది లేనిదీ ఆ మీదట అధినాయకుని వద్ద చూపించే పెర్ఫార్మెన్స్ బట్టి ఉంటుంది. ఇదంతా ఎందుకంటే ఏపీలో మరి కొద్ది నెలల్లో మంత్రి వర్గ విస్తరణ జరగనుంది. దాంతో ఎవరికి కొత్తగా పదవులు వస్తాయి అన్న దాని మీద చర్చతో పాటు, ఎవరికి ఊడుతుంది అన్నది కూడా హాట్ హాట్ డిస్కషన్ గానే ఉంది.ఇక నెల్లూరు జిల్లాకు చెందిన అనిల్ కుమార్ యాదవ్ కి ఆయన సైతం అనుకోని విధంగా మంత్రి పదవి దక్కింది. అది కూడా అత్యంత కీలకమైన జలవనరుల శాఖ దక్కింది. నిజానికి ఇది పదవి కంటే నెత్తిన బరువు లాంటిదే అని చెప్పాలి. ఒక వైపు పోలవరం ప్రాజెక్ట్ ఏపీ సర్కార్ కి ప్రతిష్టాత్మకంగా ఉంది. ఇపుడు కొత్తగా కృష్ణా నదీ జలాలపైన పొరుగు రాష్ట్రంతో వివాదం నడుస్తోంది. ఇలా అతి కీలకమైన ఈ శాఖను నిర్వర్తించే విషయంలో అనిల్ బాగా తడబడ్డాడు అని వైసీపీ పెద్దల రిమార్క్. ముఖ్యంగా పోలవరం నిధులను తెచ్చుకునే విషయంలో కేంద్రంతో సరైన తీరులో లాబీయింగ్ చేయలేదు అన్నది ఒక ఆరోపణ. ఇక కృష్ణా జలాల విషయంలో పొరుగు రాష్ట్రం అనేక అభియోగాలు మోపుతూంటే ధీటుగా స్పందించాల్సిన మంత్రి ఎందుకో జారిపోయాడన్నది ప్రభుత్వ పెద్దల అబ్జర్వేషనట.అనిల్ కుమార్ తాను జగన్ భక్తుడిని అని పదే పదే చెప్పుకుంటారు. ఆయన జగన్ మీద ఎవరైనా ఏమైనా అంటే రియాక్ట్ అయ్యే తీరు భీకరంగా ఉంటుంది. పవన్ కళ్యాణ్ వీర ఫ్యాన్ గా ఆయన ఉండి కూడా జనసేనానికి తూర్పార పట్టిన తీరు ఆయనలోని జగన్ భక్తిని చాటిచెబుతుంది. అయితే అవన్నీ రాజకీయాల్లో లెక్కలు కాదు. ఇక జగన్ ఆయనలో ఏం చూసి నాడు మంత్రి పదవి ఇచ్చారు అంటే యువకుడు, విద్యావంతుడు, సమర్ధుడు అని, పైగా నెల్లూరు లాంటి జిల్లాలో బీసీలకు అమాత్య కుర్చీ ఇచ్చి కొత్త ప్రయోగం చేశారు. కానీ జిల్లాలోనూ అనిల్ కుమార్ మీద సొంత పార్టీలో విమర్శలు ఉన్నాయి. ఇక శాఖాపరంగా కూడా ఆయన తేలిపోయారు అన్నది మరో మాట.ఇప్పటికి అందుతున్న సమాచారం ప్రకారం చూస్తే అనిల్ కుమార్ కి ఈ తడవ కుర్చీ దక్కదు అనే. ఆయనను కొనసాగించారు అంటేనే అద్భుతమని చెబుతున్నారు. ఆ జిల్లాలో రాజకీయ సామాజిక సమీకరణలు చూసుకున్నా కూడా అనిల్ కుమార్ కుర్చీ ఖాళీ చేయాల్సిందే అంటున్నారు. వచ్చేది ఎన్నికల టీమ్ .దాంతో ఈసారి సీనియర్లకే పెద్ద పీట అని చెబుతున్నారు. ఆ లెక్కన చూసినా కూడా అనిల్ కుమార్ మాజీ మంత్రిగా మిగలకతప్పదు అన్నది వైసీపీలో మాట. మొత్తానికి అనిల్ రెండున్నరేళ్ల పాటు మంత్రిగా అతి కీలకమైన శాఖను పనిచేయడం కూడా గొప్ప విషయమే అంటున్నారు.

# తిరుమలలో పారిశుద్ధ్య నిర్వహణ చక్కగా ఉండాలి

**- ఐఐటి నిపుణుల సూచనలతో మరింత మెరుగ్గైన శానిటేషన్**
**- టిటిడి ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి**

తిరుమల ,మా ప్రతినిధి ,ఆగస్టు 24, తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణలో రాజీ పడకూడదని టిటిడి ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలన భవనంలోని తన చాంబర్‌లో మంగళవారం ఆరోగ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు.        ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలకు వేలాదిగా విచ్చేసే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం ఉదయం 5 గంటలనుండి తిరుమలలో రోడ్లను శుభ్రం చేస్తున్నారని, దానిని తెల్లవారుజామున 3 గంటల నుంచి ప్రారంభించాలన్నారు. తద్వారా ఉదయానికల్లా  రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు వీలవుతుందన్నారు. తిరుమలలోని ఆరోగ్య విభాగానికి చెందిన 7 వార్డుల్లో తగినంత మంది పారిశుద్ధ్య సిబ్బంది, వర్కర్లు ఉన్నారని, వారిపై మేస్త్రీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పక్కా ప్రణాళికతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పరిశుభ్రత విషయంలో చిన్న ఫిర్యాదులు కూడా రాకుండా జాగ్రత వహించాలని చెప్పారు. రోడ్లపై కుప్పలుగా ఉండే చెత్తను డస్ట్ బిన్లు, గన్ని బ్యాగ్స్ ద్వారా ఎప్పటికప్పుడు సేకరించి తరలించాలని ఆదేశించారు. ముఖ్యంగా రెండు ఘాట్ రోడ్లలో వచ్చే చెత్తను రెండురోజులకోసారి యంత్రాల సహాయంతో శుభ్రం చేయాలన్నారు. ప్రస్తుతం ఆరోగ్య విభాగం ఉపయోగిస్తున్న యంత్రాలు వాడుకుంటూ, ఆధునిక యంత్ర పరికరాల కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న శానిటరి సిబ్బందికి ఎలాంటి ప్రమాదాలు కలుగకుండా వారికి రేడియం జాకెట్లు అందివ్వాలన్నారు. తిరుమలలో పరిశుభ్రతను మరింత మెరుగుపర్చడానికి ఐఐటి నిపుణులను ఆహ్వానించి వారి సూచనలు  తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఐఐటి వారి సహకారంతో టిటిడి ఆరోగ్య విభాగంకు ఎంత మంది సిబ్బంది అవసరం, ప్రమాణాలు, యంత్ర పరికరాలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆరోగ్య విభాగంకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రత ఏవిధంగా ఉన్నది, సిబ్బంది అటెండెన్స్ తదితర అంశాలను పరిశీలించడానికి టిటిడి సీనియర్ అధికారులకు భాధ్యతలు అప్పగించాలన్నారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందికి బయో మెట్రిక్ అటెండెన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తిరుమలలో అధిక రద్దీ ప్రాంతాల్లో, ఇతర ప్రాంతాల్లో రోజువారి శానిటేషన్ ఏవిధంగా జరుగుతున్నది, భక్తుల నుండి వస్తున్న స్పందన ఏమిటి, భవిష్యత్తులో ఆరోగ్య విభాగంకు అవసరమైన యంత్ర పరికరాలపై ఈవో సమీక్షించారు.

## డోన్ లో అగ్రిగోల్డ్ బాధితుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

డోన్  డోన్ పట్టణనం లో అగ్రిగోల్డ్ బాధితుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై యస్ జగ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, స్థానిక  వైస్సార్ పార్టీ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితులతో ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం ఏర్పాటు చేయడం జరిగింది,పట్టణంలోని వైయస్సార్  సమావేశంలో మన ప్రియతమా రాష్ట్ర ముఖ్యమంత్రి  వైయస్ జగన్మోహన్ రెడ్డి  చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , వైస్ చైర్మన్ లు కొట్రీకే హరికిషన్ గారు, జాకీర్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు, కమలాపురం రాజశేఖర్ రెడ్డి , కౌన్సిలర్ లు దినేష్ గౌడ్ , మహేష్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోస్ట్ ప్రసాద్ , వైయస్సార్ రఫీ , పాతపేట హరి హాజరయ్యారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూనాడు అగ్రిగోల్డ్ బాధితుల కష్టాలను స్వయంగా చూసారు బాధలను విన్నారు  నేను విన్నాను  నేను ఉన్నాను అని భరోసా ఇచ్చారు.. మన ప్రయతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,మరీనేడు ఇచ్చిన మాట ప్రకారం వారికి అండగా నిలబడి 7లక్షల పైచిలుకు డిపాజిటర్లకు రూ.666.84 కోట్ల చెల్లింపు చేస్తున్న  మన ప్రియతమ  రాష్ట్ర  ముఖ్యమంత్రి కి అలాగే  గౌరవ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి అగ్రిగోల్డ్  బాధితులు  కృతజ్ఞతలు తెలిపారు×ఈ కార్యక్రమంలో  మున్సిపల్ కౌన్సిలర్లువైసీపీ నాయకులుఅగ్రిగోల్డ్ బాధితులు పట్టణ ప్రజలు  తదితరులు పాల్గొన్నారు

# సర్వేలతో సరి... ఇక దారేదీ

శ్రీశైలం, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు, పేరుకుపోయిన పూడికపై హైడ్రోగ్రాఫిక్ సర్వే శనివారం నుంచి ప్రారంభమైంది. ముంబయికి చెందిన 12 మంది నిపుణులు ఈ సర్వే చేస్తున్నారు. 15 రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుంది. బోటుపైనుంచి పరికరాలను నీటిలోకి పంపి పూడిక ఎంత చేరిందో తేల్చేందుకు సర్వే చేస్తున్నారు. శ్రీశైలం జలాశయ నిర్మాణ సమయంలో నీటి నిల్వ సామర్థ్యం 308.62 టిఎంసిలు ఉండేది. 2009 వరద తర్వాత 215.807 టిఎంసిలకు పడిపోయింది. అప్పట్లో అనూహ్యంగా వచ్చిన వరదలతో పూడిక పేరుకుపోయి ఈ జలాశయం దాదాపు 93 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది. తెలుగు రాష్ట్రాల జలాశయాల నిర్వహణను కృష్ణా బోర్డు ఆధీనంలోకి తీసుకోనున్న నేపథ్యంలో ప్రస్తుత నీటి నిల్వను మరోసారి నిర్ధారించేందుకు, పూడికను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ సర్వే జరుగుతోంది. గత పదేళ్లలో ఈ జలాశయంలో ఎంతమేర పూడిక చేరిందో ఈ సర్వే ద్వారా గుర్తించనున్నారు. ఈ జలాశయం ఏటా కొంతమేర పూడుకుపోతోంది. దీంతో, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 25 నుంచి 30 అడుగుల మేర పూడిక పేరుకుపోయినట్లు అంచనా. ప్రాజెక్టు నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకూ 40 ఏళ్లయినా పూడికతీత చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఏటా దాదాపు 1.5 టిఎంసిల చొప్పున నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. కొండల మధ్య నిర్మించిన ఈ ప్రాజెక్టు 885 అడుగుల లోతు ఉంటుంది. 2009 నుంచి ఏటా సర్వేలు చేస్తున్నా, పూడిక తీయడం లేదు. 250 ఎకరాల పరిధిలో 30 అడుగుల లోతులో పూడిక ఉంటుందని అంచనా వేస్తున్నారు. పూడికతీత చిన్న విషయం కాదని, డ్రెడ్జింగ్ వంటి ప్రక్రియల ద్వారా పూడిక తీసే అవకాశం ఉన్నా, తీసిన పూడికను వేయడానికి పది వేల నుంచి 20 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పూడిక వల్ల లైవ్ స్టోరేజీకి ఎటువంటి ప్రమాదమూ ఉండదని చెబుతున్నారు. డెడ్ స్టోరేజీలోని భాగంలో మాత్రమే పూడిక ఉంటుందని, పూడిక తీయడానికి వీల్లేని విధంగా డెడ్ స్టోరేజీలో ఎప్పుడూ 30 టిఎంసిలు ఉంటాయని అంటున్నారు. ఈ జలాశయంలో సర్వే పూర్తి కాగానే కర్నూలు పరిసరాల్లోని సుంకేసుల, గాజులదిన్నె వంటి ప్రాజెక్టుల్లో సర్వే జరగనుందని శ్రీశైలం ప్రాజెక్ట్ ఎఇ అనిల్‌కుమార్ తెలిపారు. పూడికతీతకు తుంగభద్రలో గతంలో ప్రయత్నించినా సాధ్యం కాక వదిలేశారు. శ్రీశైలంలో మళ్లీ సర్వేతోనే సరిపెడతారో? లేదా ఈసారైనా పూడికతీత తీస్తారో? వేచి చూడాలి.

# చెత్త పన్ను వసూలు ప్రభుత్వ అడ్డగోలు చర్యలకు నిదర్శనం

**జనసేన నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

నెల్లూరు  .పింఛన్లలో కోత వేసి, చెత్త పన్ను వసూలు చేయడం దారుణం ప్రభుత్వ అడ్డగోలు దోపిడీలకు ఇది ప్రత్యక్ష నిదర్శనమన్న జనసేన నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అడ్డగోలు చెత్త పన్ను దోపిడీపై జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని గుర్తుచేశారు. 2021 జులై 8 వైఎస్ఆర్ జయంతి నుండి సామాజిక పింఛన్లు రూ.2250లు నుండి రూ.2500లు ఇస్తామన్న సంగతి ఇప్పుడేమైందని నిలదీశారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వలేక చెత్త పై కూడా జె ఎస్ టి శానిటరీ ట్యాక్స్)  పన్ను విధిస్తూ, దేశంలోనే అభాసుపాలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్లు 2500 రూపాయలుగా పెంచి ఇవ్వాల్సింది పోయి, అలా పెంచక వారు ఇచ్చే రూ.2250లలో కూడా 3 నెలల చెత్త పన్ను రూ.180లు కోత విధించి, గుడిసెల్లో నివసించే వృద్ధులకు, వితంతువులకు రూ.2070లు ఇవ్వడం దుర్మార్గమైన దోపిడీ చర్యగా అభివర్ణించారు. నెలకు రూ.3000లు పింఛన్ పొందే వికలాంగులకు కూడా చెత్త పన్ను రూ.180లు కట్ చేసి రూ.2820లు ఇవ్వడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ పన్ను కోతలకు సంబంధించిన ఆధారాలను రశీదులతో సహా కేతంరెడ్డి మీడియా ముందుంచారు. ఇలాంటి అడ్డగోలు దోపిడీలతో పరిపాలన సాగిస్తూ  సీఎం జగన్ మోహన్ రెడ్డి పై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా పెరిగి పోయిందని అన్నారు. రానున్న కాలంలో రాష్ట్రానికి కాబోయే సీఎం పవన్ కళ్యాణ్  అని, ఇలాంటి అడ్డగోలు విధానాలు లేకుండా ప్రజారంజక పాలన అందించే సత్తా ఉన్న నిజాయితీ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని కేతంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాకు మురళీరెడ్డి, మోష, శ్రీను ముదిరాజ్, జీవన్, జయరాజ్, వెంకట్, ఖాదర్ బాషా, చరణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నరేగా కేసులో కోర్టుకు హాజరయిన ఐఏఎస్ లు

అమరావతిఆగస్టు 24, (న్యూస్ పల్స్) నరేగా బిల్లుల చెల్లింపుపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ కేసు విషయంలో ఐఎఎస్ అధికారులు గోపాలకృష్ణ ద్వివేది, యస్.యస్. రావత్ మంగళవారం కోర్టుకు హాజరైయారు. ఇప్పటికే 400కోట్లు చెల్లించామని... మరో వారం రోజుల్లో 1100కోట్లు చెల్లిస్తామని అధకారులు కోర్టుకు తెలిపారు. పంచాయతీల అకౌంట్లలో డబ్బులు జమ చేశామని అధికారులు చెప్పడం పై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసారు. పంచాయతీ అకౌంట్లలో కాకుండా కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించి ఆ వివరాలు హైకోర్టుకు నివేదించాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.  విచారణ పూర్తయ్యే వరకు ఉన్నతాధికారులు కోర్టుకు హాజరు కావాల్సిందేనని ధర్మాసనం  స్పష్టం చేసింది.

# వంతడపల్లి లో జగనన్నకు తోడుగా మా ఊరిలో మా ఎమ్మెల్యే

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి**

విశాఖపట్నం ఆగస్టు 24, (న్యూస్ పల్స్)  పాడేరు మండలంలో వంతడపల్లి గ్రామ సచివాలయంలో జగన్ అన్న కు తోడుగా మా ఊరిలో మా ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లీ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తమకు ప్రజల నుండి వస్తున్న పిర్యాదు మేరకే సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చెప్పారు. అధికారుల తప్పిదం కారణంగా చాలామంది గిరిజనులకు అన్నీ అర్హతలు ఉండి పథకాలు పొందలేని పరిస్థితి నెలకొందని. స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజనుల నుండి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వంతడపల్లి పంచాయతీలో రూ. 14.50లక్షలతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి సదుపాయం కల్పిస్తున్నాము. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను  సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి పని చేయాలన్నారు.  శాఖల వారిగా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.  అనంతరం అగ్రిగోల్డ్ భాదితులకు చెల్లింపులు చేయడంపై సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.  కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగ రావు, స్థానిక సర్పంచ్ లు ఎం.రవనమ్మ, కూడా లక్ష్మీ, మాజీ ఎంపీపీలు ఎస్వీ రమణమూర్తి, సీదరి మంగలన్నదొర, మండల అధ్యక్షుడు ముదిలి సుదర్శన్, ఉపాధ్యక్షులు మహేష్, సీదరి రాంబాబు, యూత్ అధ్యక్షుడు కె. కొండజీ, మహిళ అధ్యక్షురాలు గల్లోంగి లక్ష్మికొండమ్మ, అన్ని పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీ అభ్యర్థులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.

# ఎంపీ ఆదాల ను కలిసిన మెట్టుకూరు చిరంజీవి రెడ్డి

నెల్లూరు  ఆగస్టు 24, (న్యూస్ పల్స్) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.చిరంజీవి రెడ్డి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కి శాలువా కప్ప, పుష్పగుచ్ఛం సమర్పించి తన అభిమానాన్ని ప్రకటించారు. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నమ్మకంతో పార్టీ నాయకులకు కు అప్పగించిన బాధితులను నెరవేరుస్తూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రజారక్షణ లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న పోలీస్ విశాఖ లో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు కు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు, గృహ నిర్మాణాల వ్యవస్థను పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్దే అని తెలిపారు . పోలీస్ కుటుంబాలకు ఆసరా కల్పిస్తూ రక్షణ శాఖ సిబ్బంది మన్ననలు పొందాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా చిరంజీవి రెడ్డి  విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా లాంఛనంగా కలిశారు. ఆయన కూడా చిరంజీవి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీలో తాలిబన్ల పేరు

విజయవాడ, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)తాలిబన్. ఈ పేరు ఇపుడు విశ్వవ్యాప్తం. ఈ పేరు అంతర్జాతీయంగా మారు మోగుతోంది. ఈ భూగోళం మీద ఉన్న దేశాలు అన్నీ కూడా ఈ పేరుని తెగ తలచుకుంటున్నాయి. ఆఫ్ఘానిస్తాన్ ని చెరబట్టిన తాలిబన్లతో పోలిక ఎవరూ పెట్టుకోరు. కానీ తెలుగు రాజకీయాల్లో మాత్రం తాలిబన్ ఇపుడు కొత్త తిట్టుగా మారిపోయింది. డిక్షనరీలో ఉన్నవీ లేనివీ కలిపి మరీ తిట్టినది తిట్టకుండా తిట్టేసుకున్న వైరి పక్షాలకు ఇపుడు తాలిబన్ క్యాచీ తిట్టుగా తోస్తోంది. అందుకే అటు వైసీపీ ఇటు టీడీపీ రెండూ కూడా ఈ పదాన్ని చాలా ఎక్కువగా వాడేస్తున్నాయి. ప్రత్యర్ధులను తిట్టాలంటే ఇంతకు మించిన పదం వేరేది ఉండదని కూడా భావిస్తున్నట్లుగా ఉన్నాయి.ఏపీలో తాలిబన్ పాలన సాగుతోందని టీడీపీ నేతలు అంటున్నారు. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మొదట ఈ తాలిబన్ పదాన్ని వాడేశారు. ఏపీలో రాక్షస పాలన అంటూ ఇప్పటిదాకా విమర్శించిన తమ్ముళ్ళకు ఇపుడు తాలిబన్ పదం బాగా దొరికేసింది. దాంతో వారు దాని బాగానే ఉపయోగిస్తున్నారు. ఇపుడు అందరి మెదళ్ళల్లో ఈ పదం ఉంది. తాలిబన్ల గురించి కూడా పూర్తి అవగాహన ఉంది. అటెన్షన్ ఉంది. దాంతో ఎటువంటి శ్రమ లేకుండా ప్రత్యర్ధిని బదనాం చేయాలంటే ఇంతకు మించిన విలువైన పదం ఎక్కడా లేదని టీడీపీ ముందుగానే వాడేసింది.మరో వైపు చూస్తే టీడీపీ అంతే కొత్త అర్ధం చెబుతున్నారు వైసీపీ ఎమ్మెల్యే జోగి రమేష్. ఆయన అసలే నోరు జోరు ఎక్కువగా చేస్తారు. ఇపుడు తాలిబన్ పదం ఆయనకు కూడా చటుక్కున దృష్టికి వచ్చింది. అంతే తెలుగు తాలిబన్ల పార్టీ అంటూ టీడీపీ గురించి చెప్పేశారు. గతంలో తెలుగు ద్రోహుల పార్టీ అంటూ ఇదే వైసీపీ నేతలు టీడీపీ మీద విమర్శలు చేశారు. ఇపుడు తాలిబన్లను చేర్చి అసలైన రాక్షల పాలన మీదేనంటున్నారు. ఒక పార్టీగా కూడా మీరు తాలిబన్లే అంటూ జోగి రమేష్ పెద్ద నోరు చేస్తున్నారు.ఆఫ్ఘనిస్తాన్ నే తాలిబన్లు ఆక్రమించారు అని అంతా అనుకుంటున్నారు. కానీ వారు ఏపీ రాజకీయాలను కూడా ఆక్రమించేశారు అని వైసీపీ, టీడీపీ నేతల తిట్ల పురాణం చూస్తే అర్ధమైపోతోంది. పైగా తాలిబన్లే నయం అని కూడా ఈ పార్టీల నేతలు అంటున్నారు

# 31 వ డివిజన్, ఏ వి కే ఎస్టేట్లో అధునాతన పార్కు నిర్మాణానికి శ్రీకారం

**పాల్గొన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి, నుడా ఛైర్మన్**

నెల్లూరు ఆగస్టు 24, (న్యూస్ పల్స్)నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, ఏ.వి.కే. ఎస్టేట్ లో 71 లక్షల రూపాయల నుడా నిధులతో నూతన పార్కుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా ఛైర్మెన్ ముక్కాల ద్వారకానాథ్ శంకుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జనావాసాలతో వేగవంతంగా విస్తరిస్తున్న ఏ.వి.కే. ఎస్టేట్ లో ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రాంతంలో ఒకచక్కటి పార్కును నిర్మించటం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలు వ్యాయామానికి, వాకింగ్ మరియు చిన్నపిల్లల ఆటలకు కు ఈ పార్కును సద్వినియోగం చేసుకోవాలి అని స్థానిక ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా నూతన నుడా చైర్మన్ మొక్కల ద్వారకనాథ్ మాట్లాడుతూ తాను నుడా ఛైర్మెన్ గా నియమితులైన తరువాత నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలో ఇది మొదటి శంకుస్థాపన అని, ఇప్పటికే నెల్లూరు గ్రామీణం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నుడా ఆధ్వర్యంలో నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ అభివృద్ధికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి  మరియు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి  తనవంతు సహకారం అందిస్తామన్నారు. 31వ డివిజన్ లో ఇప్పటికే 7 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి  అనేక అభివృద్ధి కార్యక్రమాలకు  శ్రీకారం

చుట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ రమేష్, నగర అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర రావు, అగ్రికల్చర్ మార్కెటింగ్  చైర్మెన్ యేసు నాయుడు, స్థానిక వైకాపా నాయకులు  కూకాటి హరి, నారాయణ రెడ్డి, 32వ డివిజన్ ఇంఛార్జ్ బత్తల కృష్ణ, మన్నేపల్లి రఘు, హరిబాబు యాదవ్, వంశి, సాయి రెడ్డి, సత్తార్, మమత రెడ్డి, మిద్దెమురళీ కృష్ణ యాదవ్,కరీమ  జనార్దన్, ఆది రెడ్డి, సునీల్, ఖాదర్ బాషా, నాయబ్ రసూల్, కరీముల్లా, నల్లాల శ్రీనివాసులు, మోహన్ రావు, విజయరామి రెడ్డి, స్థానిక నాయకులు నవీన్ చౌదరి, ధనుంజయ రావు, మణి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# లోకుల గాంధీ మరణం బీజేపీకి తీరనిలోటు

**గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కుంజా వెంకట నర్సయ్య**

కుక్కునూరు, ఆగస్టు 24పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలం, డెంగ్యూ ఫీవర్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓ యువనేత అకాల మరణం చెందారు. బీజేపీలో తీవ్ర విషాదం నెలకొంది. ఏపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ కొద్ది రోజుల కిందట డెంగ్యూ బారిన పడ్డారు. ఆయణ్ని విశాఖ కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. లోకుల గాంధీ ఆకస్మిక మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుక్కునూరు మండలంలోని పెదరావిగూడెం గ్రామంలో మంగళవారం నాడు కుక్కునూరు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మైసాక్షి రామచారి అధ్యక్షతన సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు లోకుల గాంధీ చిత్రా పటానికి పూల మాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కుంజా వెంకట నర్సయ్య మాట్లాడుతూ మణ్యం ముద్దు బిడ్డ లోకుల గాంధీ మరణం బీజేపీకి తీరనిలోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మైసాక్షి రామచారి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కుంజా వెంకట నర్సయ్య ,బి.సీ మోర్చ మండలఅధ్యక్షులు గంటా వీర పుల్లారావు మరియు కేసుపాక శ్రీనివాసు మరియు కార్యకర్తలు తదితరులు  పాల్గొన్నారు.

# మండలిలో ప్రోటోకాల్ ఒత్తిడి

హైదరాబాద్, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)వారంతా పెద్దల సభలో పెద్ద పెద్ద స్థానాల్లో పనిచేసిన వ్యక్తులు. పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం రెన్యూవల్ కోసం ఎదురుచూస్తూనే.. ప్రోటోకాల్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గడం లేదు. శాసన మండలి మాజీ చైర్మన్‌కు ఎప్పటిలా ఇస్తున్న సౌకర్యాలు మాకు ఎందుకు ఇవ్వరు? అంటూ అధికారులపై ఒత్తిడి చేయడంతో ఏం చెయ్యాలో తెలియక అధికారులు తలల పట్టుకుంటున్నారు.కట్ చేస్తే, తెలంగాణ శాసన మండలి మాజీల మధ్య ప్రోటోకాల్ రగడ ఇప్పుడు పీక్స్ కు చేరింది. ‘వారికో లెక్క.. మాకొ లెక్కా..’ అంటూ అధికారులపై మండిపడుతున్నారు. ఈ మధ్యనే శాసన మండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లతో పాటు మండలి చిప్ విప్ పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం వారంతా మాజీలయ్యారు. మళ్ళీ రెన్యూవల్ కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు. అయితే శాసన మండలికి ప్రొటెం స్పీకర్‌ను కూడా నియమించారు.సాధారణంగా పదవీ కాలం ముగిసిన నేతలకు రెగ్యులర్ గా ఇచ్చే ప్రోటోకాల్ తో పాటు వివిధ సౌకర్యలను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం నుండి ప్రత్యేక ఆదేశాలు వస్తే మాత్రం వారు మాజీలు అయినా యధావిధిగా కొనసాగిస్తారు. ఉదాహరణకు స్వర్గీయ మాజీ హోమ్ మంత్రి నాయిని నర్సింహారెడ్డి విషయంలో కూడా ఆయన క్యాబినెట్‌లో లేకున్నా ముఖ్యమంత్రి అదేశాలతో మంత్రుల నివాసంలో ఆయనకు క్వాటర్ కొనసాగించారుఇటు, మండలి మాజీ చెర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విషయంలోనూ ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు ఆయనకు ప్రోటోకాల్‌ను యధావిధిగా కొనసాగించడం కొంత మంది మాజీలకు మింగుడుపడటం లేదు. దీనిపై ఒక మాజీ డిప్యూటీ చైర్మన్ ఒక అడుగు ముందుకు వేసి అధికారులను గట్టిగానే ప్రశ్నిస్తున్నారని సమాచారం. “నాకు ఎందుకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదు. మాజీ చైర్మెన్‌కు ఎందుకు ఇస్తున్నారు.

# ఎమ్మెల్యే కు మంత్రిపదవి ఇవ్వాలని కురువ సంఘము డిమాండ్ సర్పంచ్ శివరాం

ఉరుకుందా నుంచి కోసిగి ఎల్లమ్మ గుడివరకు పాదయాత్ర

ఎమ్మెల్యే బలనాగి రెడ్డి కు మంత్రి పదవి ఇవ్వాలని కురువ సంఘము సభ్యులు డిమాండ్



కౌతాళం ఆగస్టు 24, ( విభారె) ఎమ్మెల్యే బలనాగి రెడ్డి కు మంత్రి పదవి ఇవ్వాలని కురువ సంఘము సభ్యులు కుంటానహల్ సర్పంచ్ శివరాం ఆధ్వర్యంలో మంగళవారం ఉరుకుందా లో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి గుడి నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఎమ్మెల్యే బలనాగి రెడ్డి కు మంత్రి ఇవ్వాలని నినాదాలు చేశారు.మంత్రాలయం నియోజకవర్గ కురువ సంఘం ఆధ్వర్యంలో ఉరుకుంద ఈరన్న స్వామి నుండి కోసిగి ఎల్లమ్మ అవ్వ వరకు పాదయాత్ర కురువ సంఘము కులస్తులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేశారు..రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మంచి ఆరోగ్యం శక్తిని ఇవ్వాలని అలాగే మన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని మన కురువ సంఘము తరపున ప్రభుత్వ నికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబరీష్ ,సర్పంచ్ శివరాం,పెద్ద లింగన్నా,రామగోవిందప్ప ,నరసింహ,సర్పంచ్ వీరేశ్, రమేష్,ముదుకప్ప, కబడ్డీ వీరేశ్,నాగరాజు,ఉప్పలప్ప సర్పంచ్ ,మల్లనహట్టి సర్పంచ్,వీరేశ్ పెద్ద ఎత్తున కురువ కులస్తులు

# సార్ చెత్త మరియు బూడిదను వెంటనే తరలించండి....

బూడిది రోడ్డుపైనే పడడంతో రాకపోకలకు కష్టంగా మారింది

రోడ్డు వెడల్పు కార్యక్రమాలు త్వరగా ప్రారంభిస్తే బాగుంటుందని ప్రజల ఆవేదన!

అధికారులు రోడ్డు వెడల్పుకు ఎందుకు స్వస్తి పలుకుతున్నారుచచ ఎమ్మెల్యే తనయుడు జై మనోజ్ రెడ్డి పై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కర్నూలు ఆగస్టు 24, ( విభారె) ఆదోని పట్టణంలో గత కొంత కాలంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి తనయుడు మనోజ్ రెడ్డి సూచనలతో స్పెషల్ డ్రైవ్ పేరుతో ఆదోని పట్టణంలో ఉన్న కాల్వలను పరిశుభ్రత మరియు కాలువ లో ఉన్న బూడిదను తొలగించడానికి ఒక నిర్ణయం తీసుకొని ఆదోనిలో ఎక్కడైతే వర్షాకాలంలో రోడ్లపైకి నీరు చేస్తున్నాయో మరియు కాలువలు నిండడం తో రోడ్డుపైకి నీళ్లు రావడం చాలా దురదృష్టకరం దాన్ని పరిగణలో తీసుకొని జయ మనోజ్ రెడ్డి గారు 60 మంది కార్మికులను తీసుకొని స్పెషల్ డ్రైవ్ తో ఆదోని లో కాల్వల ఉన్న బూడిదిలను తరలించడానికి ఎంతో కష్టపడుతున్నారు దానిలో భాగంగానే జయ మనోజ్ రెడ్డి గారు స్వతహాగా ఫీల్డ్ లోకి రావడం మరియు మున్సిపాలిటీ కమిషనర్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ లతో ఎప్పటికప్పుడు పనులపై ఆరా తీస్తున్నారు.... కాలువలో నుండి తీసిన బూడిదిను వెంటనే తరలిస్తే బాగుంటదని,, తీసిన బూడిదిను తీయ లేకుండా పెడితే వర్షం పడితే మళ్లీ బూడిద కాల్వ పోవడం గమనార్హం.. బూడిది రోడ్డు పైకి పడడంతో ట్రాఫిక్ కూడా అంతరాయం కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పట్టణ ప్రజలు కూడా కాలువలు పరిశుభ్రతపై జయ మనోజ్ రెడ్డి పై హర్షంవ్యక్తం చేస్తున్నారు... రాబోయే రోజుల్లో కూడా రోడ్ల వెడల్పు పై దృష్టి సాధించాలని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు కూడా త్వరలో ప్రారంభిస్తే బాగుంటుందని,, గడిచిన రెండేళ్లలో పట్టణంలో అంతా పేరుకు మాత్రం మార్కింగ్ వేయడం జరిగింది గాని ఎక్కడ కూడా రోడ్డు వెడల్పు కార్యక్రమాలు జరగలేదు,, అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు... రోడ్ వెడల్పు అది ఎప్పుడు జరుగుతాయని ప్రజలు ఆశతో వేచి చూస్తున్నారు,,, రోడ్డు వెడల్పు అయితే ఆదోని ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పడుతుంది అంతేకాకుండా ఆదోని కూడా ఒక విశాలమైన అందమైన ఆదోని ఏర్పరచుకోవాలని ఎంతో ఆశ ఉందని దీనిపై ఎమ్మెల్యే ప్రసాద్ రెడ్డి గారికి మరియు తనయుడు జయ మనోజ్ రెడ్డి తోడ్పడాలని ప్రజలు కోరుతున్నారు.....

# పాకాలలో క్రీడాకారుల కోసం నూతనంగా ఇండోర్ స్టేడియం ప్రారంభం...

మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడు



తిరుపతి ,ఆగస్టు 24, ( విభారె) ,చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల సమీపంలో ఉన్న శ్రీనివాసపురం వద్ద నూతనంగా క్రీడాకారులు కోసం ఇండోర్ స్టేడియంను మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడు, సర్పంచ్ కస్తూరి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడు మాట్లాడుతూ ఇండోర్ స్టేడియంను నిర్మించడానికి దాతలు కార్తీక్,గురు,దుర్గ ఎంతో ముందుండి సహాయపడి నిర్మించడానికి దోహదపడ్డాయని తెలిపారు.క్రీడారంగంలో ప్రతి ఒక్కరూ రాణించి,విజయాలు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి వైస్ చైర్మన్ యుగంధర్ చౌదరి, వైసిపి నాయకులు కపిల్ రెడ్డి, యోగానంద చౌదరి,సెంథిల్, నాగూర్ భాషా,ఇరంగారిపల్లి సర్పంచ్ నంద,ఆనంద్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి రాహుల్ సాగర్




ఎమ్మిగనూరు ఆగస్టు 24, ( విభారె)పట్టణంలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు విలేకర్ల సమావేశంలో మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ ఇటీవలే తెరిచిన గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు పాఠశాలల్లో విద్యార్థులు చాలావరకు మాస్కు ధరించి కోకుండా భౌతిక దూరాన్ని మరిచి యధేచ్ఛగా తిరుగుతున్నారని ఇది ఇలానే కొనసాగితే పిల్లలకు కొరోనా సోకే ప్రమాదం ఉందని దీన్ని దృశ్య అధికారులు ప్రత్యేక ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షబ్బీర్ రషీద్ శివ తదితరులు పాల్గొన్నారు

# మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామివారికి శేషవస్త్రం సమర్పించిన టిటిడి అదనపు ఈవో

తిరుమల, ఆగస్టు 24, ( విభారె) కర్నూలు జిల్లా మంత్రాలయంలోని శ్రీ గురురాఘవేంద్ర స్వామివారి 350వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా టిటిడి తరపున అదనపు ఈవో శ్రీ ఎ.వి.ధర్మారెడ్డి మంగళవారం ఉదయం శేషవస్త్రం సమర్పించారు. హైందవ సనాతన ధర్మవ్యాప్తికి కృషి చేసిన సద్గురువుల భగవత్ భాగవత సేవల దృష్ట్యా 2006వ సంవత్సరం నుంచి శ్రీ రాఘవేంద్రస్వామివారికి శ్రీవారి శేషవస్త్రాన్ని టిటిడి సమర్పిస్తోంది. సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి వారి కృపతో శ్రీ రాఘవేంద్రస్వామివారు జన్మించారు. శ్రీరాఘవేంద్రస్వామి పూర్వాశ్రమ నామధేయం కూడా వెంకన్న భట్ట, వెంకటాచార్యగా ప్రశస్తి. ముందుగా మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామివారికి అదనపు ఈవో శ్రీ ఏ.వి.ధర్మారెడ్డి శేషవస్త్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామివారు అదనపు ఈవోను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయం ఒఎస్డీ శ్రీ పాల శేషాద్రి పాల్గొన్నారు.



# డోన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కె యల్ యన్ రెడ్డి కు ఘన సన్మానం

డోన్ ఆగస్టు 24, ( విభారె).: డోన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు జింకల కృష్ణ, కార్యదర్శి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ కె యల్ యన్ రెడ్డి కు రోటరీ భవనం నందు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా అధ్యక్షుడు జింకల కృష్ణ మాట్లాడుతూ కోవిడ్ 19 సమయంలో మన డోన్ పట్టణ ప్రజల కోసం మునిసిపల్ కమిషనర్ కె యల్ యన్ రెడ్డి చేసిన సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు చే గుర్తింపు పొంది ప్రశంసలు అందుకున్నారు,అంతే కాకుండా మన డోన్ పట్టణం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు, అటువంటి మహోన్నత వ్యక్తి మన కమిషనర్ ను సన్మానించడం మా బాధ్యత అని అన్నారు, అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కమిషనర్ కె యల్ యన్ రెడ్డి కు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, డిష్ రఫీ,ఏ సి పుల్లారెడ్డి, రాజయ్య గౌడ్, రాజా విజయకుమార్, జగ్మోహన్, గౌండా శాలు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు




# తమన్నా.. నితిన్ పోటీ పడ్డట్లుగా ఉన్నారు




నితిన్ హీరోగా హెబ్బా పటేల్ హీరోయిన్ గా తమన్నా ముఖ్య పాత్రలో నటించిన మాస్ట్రో సినిమా విడుదలకు సిద్దం అయ్యింది. కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా ను డైరెక్ట్ ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ సినిమా ను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వారు కొనుగోలు చేయడం జరిగింది. వారు ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే సినిమాపై ఆసక్తి కలుగుతోంది. ఇది ఓటీటీ కంటెంట్ మూవీ కాదని.. థియేటర్లలో ఎంజాయ్ చేయాల్సిన మూవీ అనిపించే విధంగా ట్రైలర్ ఉంది అనడంలో సందేహం లేదు.ఈ సినిమాలో మొదటి నుండి అందరికి తెలిసిన విధంగా నితిన్ అంధుడిగా కనిపించబోతున్నాడు. అయితే నిజంగా అంధుడేనా అనే అనుమానం కలిగేలా ట్రైలర్ లో కొన్ని షాట్స్ ఉన్నాయి. ఒరిజినల్ బాలీవుడ్ మూవీ అంధాదున్ ను చూడని వారు ట్రైలర్ చూస్తే ఖచ్చితంగా థ్రిల్ ఫీల్ అయ్యేలా.. సినిమా చూడాలనిపించేలా ట్రైలర్ ఉంది అనడంలో సందేహం లేదు. నితిన్ మరియు తమన్నాలు పోటీ పడి మరీ నటించినట్లుగా ట్రైలర్ చూస్తుంటే అనిపిస్తుంది. నితిన్ మరియు నభా నటేష్ ల మధ్య లవ్ కమ్ రొమాన్స్ కూడా ఆకట్టుకునే విధంగా ఉంటుందనిపిస్తుంది.ఈ సినిమా లో నితిన్ నటన మరో లెవల్ లో ఉంటుందని అనిపిస్తుంది. అంధుడిగా నటించడం అంటే మామూలు విషయం కాదు. అది కాకుండా కళ్లు ఉండి లేనట్లుగా నటించడం అంటే మరింతగా ఛాలెంజింగ్. ఆ ఛాలెంజ్ ను నితిన్ సాధ్యం అయినంత వరకు సక్సెస్ గా నిర్వర్తించి ఉంటాడు అనిపిస్తుంది అంటూ ట్రైలర్ చూస్తుంటే అనిపిస్తుంది. సినిమా ను సెప్టెంబర్ 9వ తారీకున విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల టాక్. నితిన్ ఇటీవల చెక్ మరియు రంగ్ దే సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి కమర్షియల్ గా సక్సెస్ అవ్వలేక పోయాడు. మరి ఈ సినిమా ఫలితం ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ సినిమాలో తమన్నా చాలా విభిన్నమైన పాత్ర చేసింది.ఆమె ట్రైలర్ లో చెప్పిన డైలాగ్ సినిమాల్లో మర్డర్ చూడ్డానికే భయపడేదాన్ని.. నిజంగా మర్డర్ చేయాల్సి వచ్చింది అంటూ చెప్పిన డైలాగ్ సినిమా పై అంచనాలు ఆసక్తి పెంచడంతో పాటు ఆమె పాత్ర చాలా స్పెషల్ గా ఉంటుందని అనిపించింది. హిందీలో టబు పోషించిన పాత్రను తమన్నా తెలుగు లో పోషించింది. తెలుగు వర్షన్ లో చాలా మార్పులు చేర్పులు చేశారు. కనుక తమన్నాకు ఇంకా ఎక్కువ స్కోప్ దక్కింది. నితిన్ మరియు తమన్నాల మద్య ఉండే సన్నివేశాలు మరో లెవల్ అన్నట్లుగా ఉంటాయని అంటున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు మహతి స్వర సాగర్ సంగీతాన్ని అందించాడు. నితిన్ హోమ్ బ్యానర్ లో ఈ సినిమాను నిర్మించడం జరిగింది.

# బెంగుళూరు డాన్ ఎంట్రీ మాములుగా లేదే

బెంగుళూరు సిటీ మొట్టమొదటి డాన్ ఎంపీ జయరాజ్ జీవితకథ ఆధారంగా కన్నడ భాషలో 'హెడ్ బుష్' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఇందులో 'భైరవగీత' ఫేమ్ ధనుంజయ్ డాన్ పాత్రని పోషిస్తున్నారు. శూన్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ప్రకటన నాటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి. డాన్ స్టోరీలకు ఉండే క్రేజ్ నేపథ్యంలో కన్నడ ప్రేక్షకులు రిలీజ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో అభిమానుల అంచనాల్ని రెట్టింపు చేస్తూ హీరో జన్మదినోత్సవం సందర్భంగా టీజర్ ని రిలీజ్ చేసారు.టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్ ఆల్ ఇండియా రేడియో న్యూస్ బులిటెన్ తో ప్రారంభమవుతుంది. బెంగుళూరు సిటీ డాన్ ఎంట్రీ టీజర్ లో అదరగొట్టారు. డాన్ పాత్రని సినిమాలో ఓ రేంజ్ లో హైలైట్ చేస్తున్నారని అర్థమవుతోంది. డాన్ గా కెరీర్ ముగించి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్న సన్నివేశాన్ని టీజర్ లో చక్కగా చూపించారు. జిందా బాద్ జిందా బాద్ అంటూ ఫాలోవర్స్ చేస్తోన్న హడావుడి.. టీజర్ లో ఆర్.ఆర్.ఆర్ బాగున్నాయి. డాన్ నుంచి ఎంపీగా మారిన తర్వాత కథని సినిమాలో హైలైట్ చేస్తారా? లేక డాన్ స్టోరీపై దర్శకుడు ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారా? అన్నది చూడాలి.ఇందులో పంజాబీ బ్యూటీ పాయల్ రాజ్ పుత్ డాన్ గాళ్ ఫ్రెండ్ పాత్రలో నటిస్తుంది. పాయల్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. డాన్ పాత్ర చాలా మంది గాళ్ ఫ్రెండ్స్ ఉంటారు. కానీ పాయల్ మొదటి గాళ్ ఫ్రెండ్ పాత్రలో మెయిన్ లీడ్ లో కనిపించనుంది. ఈ చిత్రాన్ని దక్షిణాదిన అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. తెలుగులో కూడా పెద్ద ఎత్తున రిలీజ్ కానుంది.




# మహేష్ వల్ల చైతూ సినిమా వాయిదా.. క్యాన్సిల్ అవ్వలేదు

సూపర్ స్టార్ మహేష్ బాబు తో ప్రస్తుతం సర్కారు వారి పాట సినిమా చేస్తున్న దర్శకుడు పరశురామ్ ఇటీవల అల్లు అర్జున్ కు కథ చెప్పి ఓకే చెప్పించుకున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అర్జున్ హీరోగా పరశురామ్ దర్శకత్వంలో సినిమా తెరకెక్కబోతున్నట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో మరో ఆసక్తికర ప్రచారం ఒకటి మొదలు అయ్యింది. పరశురామ్ దర్శకత్వంలో అక్కినేని హీరో నాగచైతన్య హీరోగా ఒక సినిమా తెరకెక్కబోతున్నట్లుగా ఆ మధ్య వార్తలు వచ్చాయి. సినిమా పట్టాలెక్కబోతుంది అనుకుంటూ ఉండగా ఇద్దరి మధ్యలోకి మహేష్ బాబు వచ్చి చేరాడు. దాంతో చైతూ.. పరశురామ్ ల కాంబో మూవీ అటకెక్కిందని కొందరు.. క్యాన్సిల్ అయ్యిందని మరి కొందరు కామెంట్స్ చేశారు.సర్కారు వారి పాట సినిమా తర్వాత అల్లు అర్జున్ తో పరశు రామ్ సినిమా ఉంటుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇక చైతూ సినిమా పూర్తిగా క్యాన్సిల్ అయినట్లే అంటూ కొందరు అనుకుంటూ ఉన్నారు. ఈ సమయంలో పరశు రామ్ కాంపౌండ్ నుండి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వచ్చింది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మహేష్ బాబుతో ప్రస్తుతం చేస్తున్న సర్కారు వారి పాట సినిమా తర్వాత పరశురామ్ చేయబోతున్న మూవీ నాగచైతన్యతో అంటూ క్లారిటీ ఇచ్చారు.సర్కారు వారి పాట సినిమా తర్వాత పరశురామ్ క్రేజ్ అమాంతం పెరగడం ఖాయం. అలాంటి దర్శకుడితో నాగచైతన్య మూవీ కన్ఫర్మ్ గా ఉందంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో అక్కినేని ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఉన్నారు. మహేష్ బాబు నుండి ఆఫర్ రావడం వల్ల చైతూ సినిమాను వాయిదా వేశాడే తప్ప వదిలేయలేదు.. అందుకే పరశురామ్ తదుపరి సినిమా నాగచైతన్యతో అంటూ సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో చైతూ మరియు పరశురామ్ ల కాంబో మూవీ ప్రేక్షకుల ముందుకు వస్తుందేమో చూడాలి.



# తాలిబన్ల రాజ్యంలో తొలి నియామకం.. అఫ్గాన్ క్రికెట్ చీఫ్‌గా ఫజ్‌లీ



కాబూల్: అఫ్గనిస్తాన్‌ను తమ ఆధీనంలోకి తెచ్చుకున్న తర్వాత తాలిబన్లు మొట్టమొదటి అధికారిక నియామకాన్ని చేపట్టారు. అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) చైర్మన్‌గా అజీజుల్లా ఫజ్‌లీకి పట్టం కట్టారు. కొద్ది రోజుల కిందట అఫ్గాన్ క్రికెట్ బోర్డు అధికారులతో సమావేశమైన తాలిబన్లు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అఫ్గాన్‌లో తాలిబన్ల రాజ్యం ఏర్పడ్డాక చోటు చేసుకున్న అతిపెద్ద నియామకం ఇదే కావడం విశేషం. ఫజ్‌లీ 2018-19లో ఏసీబీ చీఫ్‌గా వ్యవహరించాడు. అయితే 2019 వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్తాన్ దారుణ ప్రదర్శన(చివరి స్థానంలో నిలవడంతో) కారణంగా అతడు పదవి నుంచి వైదొలిగాడు. ఫజ్‌లీ హాయంలో అఫ్గాన్ క్రికెట్ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుందని తాలిబన్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే, అఫ్గానిస్తాన్ జట్టు వచ్చేనెలలో పాక్‌తో మూడు వన్డేల సిరీస్‌లో తలపడాల్సి ఉండింది. అయితే కారణాలు ప్రకటించకుండా ఈ సిరీస్‌ను వాయిదా వేస్తున్నట్లు అఫ్గాన్ క్రికెట్ బోర్డు తాజాగా ప్రకటించింది. ఓవైపు క్రికెట్‌కు మద్దతిస్తామని.. క్రికెటర్లు భయపడాల్సిన అవసరం లేదని.. స్వేచ్ఛగా క్రికెట్ ఆడుకోవచ్చని ప్రకటించిన తాలిబన్లు.. ఒక్కరోజు వ్యవధిలోనే కారణాలు వెల్లడించకుండా సిరీస్‌ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. వాస్తవంగా ఈ సిరీస్ శ్రీలంకలో జరగాల్సి ఉండింది. అయితే, కాబూల్ నుంచి వాణిజ్య విమానాల రాకపోకలను రద్దు చేయడం, కరోనా కేసులు బాగా పెరగడంతో శ్రీలంకలో 10 రోజుల లాక్‌డౌన్ విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సిరీస్‌ను పాక్‌లో జరపాలని ఏసీబీ తొలుత నిర్ణయించింది.

# చీరకట్టులో కుందనపు బొమ్మలా 'పీవీ సింధు'

భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి మన తెలుగమ్మాయి పీవీ సింధు పూల రంగు చీర కట్టుకుని కుందనపు బొమ్మలా మెరిసింది. చీరకట్టులతో తెలుగమ్మాయిలా కనిపిస్తూ ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ఫొటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. చిరునవ్వు చిందిస్తూ చీరలో మెరిసిపోతున్న సింధును చూసిన అభిమానులు, నెటిజన్లు తెగ లైక్‌లు కొట్టేస్తున్నారు. ఆ ఫొటోలకు ఏడు లక్షల మందికిపైగా లైక్స్ కొట్టారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా రూపొందించిన చీరలో సింధు కనిపించింది. ఎప్పుడూ క్రీడా దుస్తుల్లో కనిపించే సింధు ఇప్పుడు సంప్రదాయ దుస్తుల్లో దేవకన్యలా ప్రత్యక్షమైంది. తెలుపు చీరలో గులాబీ, నీలం, పర్పుల్ పూలు త్రెడ్‌వర్క్ చేసి ఉంది. ఈ చీర విలువ దాదాపు కొన్ని వేలల్లో ఉంటుందని ఫ్యాషన్‌ప్రియులు చెబుతున్నారు.సింధుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 2.6 మిలియన్ల మంది ఫాలో అవుతున్నారు. కాగా పీవీ సింధు ఇటీవల జరిగిన టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన విషయం తెలిసిందే. వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకం సాధించి సింధు సత్తా చాటింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**